




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

ఆదివారం 22, జూన్, 2025





- కేజీ విబి ఆశ్రమ పాఠశాల ప్రారంభోత్సవం
- ఇందిరమ్మ గృహాలకు శంకుస్థాపనలు హక్కు పత్రాలు అందజేత

## ఉమ్మడి ఆళ్లపల్లి గుండాల మండలాల్లో

# మంత్రి పొంగులేటి పర్యటన

గుండాల/ ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణాల శాఖ, పౌర సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉమ్మడి మండలాలలో శనివారం పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేసారు. ఈ మేరకు గుండాల మండలం జగ్గు తండా నుండి లక్ష్మీదేవిపల్లి వరకు బిటి రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆళ్లపల్లి మండలంలోని రూ 3 కోట్ల 35 లక్షలతో నిర్మించిన కస్తూర్బా ఆశ్రమ పాఠశాలను, అలాగే రూ 85 లక్షలతో నిర్మించిన ప్రహరీ గోడను ప్రారంభించారు.అనంతరం ఆళ్లపల్లిలోని బత్తిని శ్రీధర్ ఇందిరమ్మ గృహ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. 2వ పేజీలో...




# యోగాతో ఆనందమైన జీవితం

డాక్టర్ రామచంద్రరావు

ఖమ్మం టౌన్ సూర్య న్యూస్ : యోగ చేయడం ద్వారా ఆరోగ్యంతో పాటు ఆనందమైన జీవితం లభిస్తుందని, ఆనందమైన జీవితానికి యోగ ఎంతో అవసరమని పకృతి వైద్యులు డాక్టర్ కే వై రామచంద్ర రావు అన్నారు. శనివారం ఖమ్మం టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబంలో ప్రతి ఒక్కరు ఆరోగ్యం కాపాడుకోవాలని గత 20 సంవత్సరాలుగా సిద్ధార్థ యోగ విద్యాలయం ద్వారా నాలుగు రాష్ట్రాల్లో యోగా సెంటర్లు ద్వారా ప్రజలకు మంచి చేసే అవకాశం లభించడం గర్వంగా ఉందని డాక్టర్ రామచంద్రరావు అన్నారు. 2వ పేజీలో...



## ఏసీబీకి చిక్కిన అవినీతి కంప్యూటర్ ఆపరేటర్

రూ.4వేలు లంచం డిమాండ్ !...

వలపన్ని పట్టుకున్న ఏసీబీ అధికారులు

బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్)- బూర్గంపాడు మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో ఓ అవినీతి అధికారిని ఏసీబీ అధికారులు పట్టుకున్న సంఘటన శనివారం జరిగింది.ఉమ్మడి ఖమ్మం జిల్లా ఏసీబీ డీఎస్పీ రమేష్ తెలిపిన వివరాలు ప్రకారం.. మండలా నికి చెందిన ఓ వ్యక్తి నూతన రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న క్రమంలో తహశీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్ నవక్రాంత్ రేషన్ కార్డు ధరఖాస్తుదారుడు నుంచి రేషన్ కార్డు ప్రాసెస్ చేసి ఆప్డ్ చేయడం కోసం రూ.4వేలు లంచం డిమాండ్ చేసినట్లు తెలిపారు. దీంతో భాదితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించగా ఏసీబీ డీఎస్పీ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. 2లో



## భూమి పట్ట మార్పిడికి లంచం డిమాండ్ చేసిన ఎమ్మార్వో

అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) - మండలపరిధిలోని మల్లెల మడుగు గ్రామానికి చెందిన ఆబోతు అరుణ 20 కుంటల పట్టా భూమి సర్వే నెంబర్ 235/1/2 నెల్లిపాక రెవిన్యూ పరిధిలో గల భూమిని అదే గ్రామానికి చెందిన తూము శేఖర్ 13 కుంటలనర, బద్ది సందీప్ 6 కుంటలనర భూమిని కొనుగోలు చేసుకుని పట్టా మార్పిడికి మీ సేవలో స్లాట్ బుక్ చేసుకున్నారు. వారి ఇరువురి రిజిస్ట్రేషన్ చేసినందుకుగాను తహసిల్దార్ రూ 25 వేలు డిమాండ్ చేశారని, వీరు ఎమ్మార్వో కి రూ 5000 లు లంచంగా ఇచ్చినట్లు వారు తెలియజేశారు.



## పోడు వ్యవసాయం ఆదివాసీల హక్కు

- పోడు ఉపాధి నుంచి ఆదివాసీలను దూరం చేయొద్దు
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- అడవులనే నమ్ముకొని పోడు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న వలస ఆదివాసీల భూములను లాక్కొని వారికి ఉపాధి లేకుండా చేయొద్దని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా ప్రభుత్వాన్ని, అటవీశాఖ అధికారులను కోరారు. చుంచుపల్లి మండలం, పెనగడప పంచాయతి అటవీ ప్రాంతంలోని జగ్గారం, పాలవాగు, గడ్డిగుట్ట, జగ్గారం, మర్రిగూడెం ఆదివాసీ గూడేలను శనివారం అయన సందర్శించిన అనంతరం జగ్గారం గ్రామంలో అటవీశాఖ, ఆదివాసీ కుటుంబాలతో సమావేశమయ్యారు. ఈ సందర్బంగా సాబీర్ మాట్లాడుతూ దశాబ్దాల క్రితం బ్రతుకుదెరువుకోసం ఇతర ప్రాంతాల నుంచి వలసవచ్చిన ఆదివాసీ కుటుంబాలు పెనగడప శివారులో స్థిరనివాసాలు ఏర్పాటు చేసుకొని పోడు వ్యవసాయంపై 2లో..

# ఉమ్మడి ఆళ్లపల్లి గుండాల మండలాల్లో మంత్రి పొంగులేటి పర్యటన





మొదటి పేజీ తరువాయి

అనంతరం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఇందిరమ్మ గృహ లబ్ధిదారులు 159 మందికి ఇందిరమ్మ గృహ హక్కు పత్రాలు అందజేశారు. అనంతరం గుండాల మండలం మామకన్ను గ్రామంలో సుమారు రూ 2 కోట్ల 50 లక్షలు వ్యయంతో నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించారు. తూరుబాక గ్రామంలో ఇందిరమ్మ గృహ లబ్ధిదారుడి గృహానికి నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. చీమలగూడెం ఆర్అండ్‌బి రోడ్డు నుండి ఇప్పలగుంట వరకు బిటి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించారు. గుండాల మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఇందిరమ్మ గృహ లబ్ధిదారులకు హక్కు పత్రాలు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలు గెలిపించిన కాంగ్రెస్ ప్రభుత్వం వారి అభ్యున్నతి కోసం అహర్నిశలు పాటుపడుతుందని పేదవాడి సొంతింటి కల నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా రాష్ట్రంలో ఏ ఒక్కరు గుడిసెలో ఇబ్బంది పడకూడదని ఉద్దేశంతో ఆ దిశగా ఇంటి నిర్మాణాలను చేపట్టిందన్నారు. ఈ క్రమంలోనే పినపాక నియోజక వర్గానికి 4500 గృహాలను ఇవ్వడం జరిగిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి దశలవారీగా ఇందిరమ్మ గృహాలు అందజేస్తామన్నారు. గత ప్రభుత్వం ఎనిమిదిన్నర లక్షల కోట్లు అప్పుల భారం కాంగ్రెస్ ప్రభుత్వం వేసిందని అయినప్పటికీ ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. రాష్ట్ర మంత్రులు అహర్నిశలు కృషి చేస్తున్నామన్నారు. ఆడపడుచులకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించామని, అలాగే రైతులకు రుణమాఫీ సన్న వడ్లకు క్వింటాకు రూ 500 ల బోనస్ లు అందిస్తున్నామని, రైతు కూలీలకు ఆత్మీయ భరోసా రైతు భరోసా పథకాలు ఇస్తున్నామన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఎంతో ఆత్మీయతతో గెలిపించారని రాబోయే ఎన్నికలలో కూడా అదే ఆత్మీయతను చూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాద్ ఎంపీ బలరాం నాయక్ ఇ పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు జిల్లాకలెక్టర్ జి జితేష్ పాటిల్, ఐటిడిఓ పిఓ రాహుల్, ఎస్పి రోహిత్ రాజు, డిఎస్పి చంద్రభాను, డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య , సిపిఐ రాష్ట్ర కార్యదర్శి బి అయోధ్య మండల అధ్యక్షులు ముత్యమాచారి ఆళ్లపల్లి మండల అధ్యక్షులు రామ నరసయ్య కో ప్రచార కమిటీ అధ్యక్షులు వాసం శ్రీకాంత్, సీనియర్ నాయకులు మొహమ్మద్ అతహర్ గౌర బోయిన సుబ్బారావు. భరత్ పినపాక నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి గ,మండల పిఎస్ఆర్పివిఆర్ యువసేన కాంగ్రెస్ పార్టీ కో–ఆర్డినేటర్ ఎస్ కే ఖదీర్ , మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు అశోక్ , ఎఎంసీ డైరెక్టర్ ఊకె బుచ్చయ్య, మాజీ ఎంపిపి చాట్ల పద్మ , మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పోడు వ్యవసాయం ఆదివాసీల హక్కు

జీవిస్తున్నారని, వీరికి అటవీ హక్కుల చట్టం ప్రకారం పోడు భూములపై హక్కులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై, జిల్లా అధికార యంత్రంగంపై ఉందన్నారు. చట్టం ప్రకారం ఒక్కో కుటుంబం తొమ్మిది ఎకరాలలోపే పోడు సాగుచేసుకొని జీవిస్తున్నారని, అటవీ శాఖా అధికారులు వీరిని పోడు నుంచి దూరం చేసే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. గతంలో వీరు సాగుచేసుకుంటున్న భూములను స్వాధీనం చేసుకోవడంతో మిగిలిని భూమిని నాలుగు గ్రామాలకు చెందిన 200 ఆదివాసీ కుటుంబాలు సాగుచేసుకొని జీవిస్తున్నారని, ఈ భూమిని సైతం



లాక్కునే ప్రయత్నాలు చేయడం సరైంది కాద న్నారు. భూములలు లాక్కునే ప్రయత్నాలు మానుకొని స్వేచ్ఛగా వ్యవసాయం చేసుకునే వెసులుబాటు కల్పించాలని, పోడు పట్టాలు మంజూరు చేయాలనీ కోరారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు నీడలా సుధాకర్, మన్నెం వెంకన్న, కట్టా ఉదయ్, తాజుద్దీన్, కుంచం శ్రీనివాసరావు, మూతి శ్రీనివాస్, దస్తగిరి, ఖాసీం ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# వలస ఆదివాసీల సాగు భూముల జోలికి రావద్దు

**వలస ఆదివాసులపై పెట్టిన అక్రమ కేసులు ఉపసంహరించుకోవాలి**

**వలస ఆదివాసులకు అండగా సిపిఎం**

**సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు**

**ఫారెస్ట్ అధికారులు దాడి చేసిన గ్రామాన్ని సందర్శించిన సిపిఎం జిల్లా నాయకత్వం**



**బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్) –** మండలపరిధిలోని ఇరవెండి గ్రామం కోస గుంపు వలస ఆదివాసీల సాగు భూముల్లో ఫా రెస్ట్ అధికారులు బుల్డోజర్ తో కందకాలు త్రవ్వడాన్ని వెంటనే ఆపాలని సిపిఎం జిల్లా కార్య దర్శి మచ్చా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శనివారం ఫారెస్ట్ అధికారులు కందకాలు త్రవ్వ డానికి వెళ్ళిన సాగు భూములను సిపిఎం జిల్లా కార్యద ర్శి మచ్చా వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు గద్దల శ్రీనివా స్,మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు లు పరిశీ లించారు.ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ వలస ఆదివాసీ ల పై ఫారెస్ట్ అధికారుల చర్యలు సరియైనది కాదని ఆయన విమర్శించారు.గత ఇరవై ఐదు సంవత్స రాలుగా ఇక్కడే నివాసం ఉంటూ పోడు సాగు చేసుకుని జీవిస్తున్నారన్నా రు. వలస ఆదివాసులపై ఫారెస్ట్ అధికారులు ఏకపక్షంగా సాగులో ఉన్న భూము లను ఆక్రమిం చడం కోసం బుల్డోజర్ తీసుకువచ్చారన్నారు. బుల్డోజర్ ను అడ్డుకున్న ఆదివాసీ మహిళలను బలవంతంగా పక్కకు నెట్టి వేయడం వల్ల వారికి గాయాలయ్యాయన్నారు. ఫారెస్ట్ అధికారుల చర్యలను సిపిఎం తీవ్రంగా ఖండిస్తుంద న్నారు.ఆదివాసీలపై పెట్టిన అక్రమ కేసులు వెనక్కి తీసు కోవాలని ఆయన డిమాండ్ చేశారు. తప్పుడు కేసులు పెడితే ఉ ద్యమం ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.ఆదివాసీలకు అండగా సిపిఎం ఉంటుందని పేర్కొన్నారు.వారికి ఆభూమి తప్ప వేరే ఆధారం లేదన్నారు. ప్రభుత్వం ఈ గ్రామానికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందని మౌలిక వసతులు కల్పించిందని ఆయన అన్నారు. ఇన్ని సంవత్సరాల తర్వాత ఇప్పుడు వెళ్లి ఆ భూములు ఖాళీ చేయాలని బలవంతం చేయడం సబబు కాదని ఆయన అన్నారు. ఆది వాసి గిరిజనులకు అటవీ హక్కుల చట్టం ప్రకారం పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని ఆయన డిమాం డ్ చేశారు.వలస ఆదివాసీలకు ఎస్టీ సర్టిఫికెట్లు ఇవ్వాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో తెల్లం కోస,తాటి పాండే, కుండ రమేష్, తాటి ఉంగ,మడకం సునీత, మడకం నందిని, లక్ష్మి, తాటి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## త్రుటిలో తప్పిన పెను ప్రమాదం

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు ,కొత్తగూడెం ప్రధాన రహదారిలోని కంకర మిల్లు సమీపంలో శుక్రవారం అర్ధరాత్రి కారు అదుపుతప్పి బోల్తా పడి తృటిలో తప్పిన ప్రమాద సంఘటన. వివరాలు ఇలాఉన్నాయి. ఇల్లందు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ ఇల్లందు నుండి పాల్వంచ కారులో వెళుతుండగా, ప్రయాణిస్తున్న కారు శుక్రవారం అర్ధరాత్రి సమయంలో టేకులపల్లి మండలంలోని లాలు తండా,కంకర మిల్లు సమీపంలో అదుపుతప్పి బోల్తా కొట్టింది. దీంతో ఈ ప్రమాదంలో కమిషనర్ శ్రీకాంత్ తలకు తీవ్ర గాయాలుకావడంతో, కోయగూడెం నుండి కొత్తగూడెం వైపువెళ్తున్న బొగ్గు లారీలోనే కమిషనర్ ను కొత్తగూడెంకు వైద్యశాలకు తరలించి,పరిస్థితి విషమించడంతో, అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు తెలిపారు.

# యోగాతో ఆనందమైన జీవితం



మొదటి పేజీ తరువాయి

మరో ముఖ్య అతిథిగా టి యు డబ్ల్యు జే (ఐ జే యు) రాష్ట్ర కార్యదర్శి రామ్ నారాయణ మాట్లాడుతూ నిత్యం యోగా చేయడం ద్వారా ఎటువంటి అనారోగ్యం దరిచేరదన్నారు. యోగాతో మానవునికి మానసిక శారీరకంగా దృఢత్వం కలుగుతుందన్నారు. త్వరలో జర్నలిస్టులందరికి యోగ క్లాసులు నిర్వహిస్తామని డాక్టర్ రామచంద్ర ఆధ్వర్యంలో జరుగుతున్నయోగ కార్యక్రమంలో అద్భుతంగా ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ యోగ విద్యాలయం మాస్టారు కోదండరాం, కార్యక్రమం నిర్వాహకులు కృష్ణమూర్తి, వేణు, అప్పారావు, వెంకన్న, సుమారు వందమంది యోగ సభ్యులు పాల్గొన్నారు.

## ఏసీబీకి చిక్కిన అవినీతి కంప్యూటర్ ఆపరేటర్

మొదటి పేజీ తరువాయి

ఈ క్రమంలో ఆపరేటర్ నవక్రాంత్కు లబ్దిదారుడు నుంచి రూ.2500 డబ్బులు తీసుకుండగా అధికారులు పట్టుకున్నారు. బూర్గంపాడు తహశీల్దార్ కార్యాలయంలో అవినీతి అధికారులను ఏసీబీ అధికారులు దాడి చేసి పట్టుకున్న సంఘటన ఇది ముచ్చట గా మూడోసారి. గతంలో కూడా ఇదే కార్యాలయంలో ఇరువురు డిప్యూటి తహశీల్దార్లు భరణి బాబు, శ్రీనివాసరావు, ఆపరేటరు దినేష్ లను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. శనివారం మరల ఏసీబీ అధికారులు వలపన్ని కంప్యూటర్ ఆపరేటర్ సి. హెచ్. నవక్రాంత్ ను పట్టుకున్నారు.

## భూభారతి దరఖాస్తుల స్వీకరణ గడువు పెంచాలి

**సిపిఐ మండల కార్యదర్శి సుంకుపాక ధర్మ**



**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్) –** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు భూ సమస్యలను పరిష్కరించే దిశలో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన భూభారతి దరఖాస్తుల స్వీకరణ గడువు ఈనెల 20వ తేదీ వరకు ముగియడంతో దరఖాస్తులు చేసుకునేవారు మండలంలో ఇంకా ఉండటం చేత దరఖాస్తుల స్వీకరణ గడువు పెంచాలని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి సుంకుపాకు ధర్మ శనివారం ఒక ప్రకటనలో రెవెన్యూ అధికారులను కోరారు. దరఖాస్తుల స్వీకరణ సమయంలో పలు కారణాల చేత దరఖాస్తులు చేసుకొని వారికి గడువును పెంచి పలు భూ సమస్యల దరఖాస్తులు చేసుకునేలా అవకాశం కల్పించాలని ఆయన కోరారు.

## నకిలీ విత్తనాలమ్మితే కఠిన చర్యలు

**మండల వ్యవసాయ అధికారి హెచ్చరిక**



**అశ్వారావుపేట సూర్య రూరల్ ( మేజర్ న్యూస్) –** నకిలీ పురుగుమందులు, నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి శివరామ ప్రసాదు తెలిపారు. రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని కొందరు నకిలీ పురుగుమందులను విక్రయిస్తున్నారని సమాచారం వస్తుంది. అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని శివరామ ప్రసాదు హెచ్చరించారు. నకిలీ విత్తనాలు, పురుగుమందులను అమ్మడం లేదా సరఫరా చేయడం చట్టరీత్యా నేరం. అలాంటి వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని . రైతులు కూడా అప్రమత్తంగా ఉండాలని, అనుమతి లేని దుకాణాల నుండి విత్తనాలు, పురుగుమందులు కొనవద్దని మండల వ్యవసాయ అధికారి శివరామ ప్రసాదు అన్నారు. నకిలీ విత్తనాలు, పురుగుమందుల గురించి సమాచారం ఉంటే వ్యవసాయ అధికారులకు మరియు రెవెన్యూ, పోలీస్‌శాఖ అధికారులకు తెలియజేయాలని సూర్య తెలుగు దినపత్రిక తెలిపింది.

# పెద్ద గొల్లగూడెం ఆశ్రమ పాఠశాలలో ఘనంగా యోగా దినోత్సవం

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) –** మండల పరిధిలోని దుర్గం గొల్లగూడెం బాలికల ఆశ్రమ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్ చంద్రకళ ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీలకు యోగ క్లాసులు నిర్వహించారు. ఈ క్రమంలోనే హెచ్ఎం చంద్రకళ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే యోగా చేయడం ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలని, యోగ చేయడం వలన పరిపూర్ణ ఆరోగ్యానికి బాటలు వేయడం జరుగుతుందన్నారు. ఈ దిశలోనే మానసిక ఒత్తిడి, చేసే పని పట్ల ఏకగ్రత అంతేకాకుండా జీవన ప్రమాణాన్ని పెంచుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఈటి వాణి,యోగ మాస్టర్ తయారయ్యా, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్‌ను పరామర్శించిన మడత

**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు మున్సిపల్ కమిషనర్ చింత శ్రీకాంత్ శుక్రవారం రాత్రి ఇల్లందు నుండి పాల్వంచ కు కారులో వెళుతుండగా కారు పల్టికొట్టడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. కాగా ఆయనను హుటాహుటిన ఖమ్మం ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్, ఖమ్మంకి వెళ్లి కమిషనర్ ను పరామర్శించారు. త్రుటిలో ఘోర ప్రమాదం తప్పిందని, త్వరలోనే కోలుకొని ఇల్లందు పట్టణ ప్రజలకు సేవలు అందించాలని ఆయన గౌడ్ ఆకాంక్షించారు.



# డిగ్రీ కళాశాలలో స్వర్గీయ జయశంకర్ వర్ధంతి

**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 14వ వర్ధంతినీ స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ టి ప్రభాకర్ రావు జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించిన అనంతరం మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానీయుడు తెలంగాణ భౌగోళిక చిత్ర ఆవిష్కరణ కోసం జయశంకర్ నిధులు నీళ్లు నియామకాల గురించి ఖండాంతరాలలో ఉన్నటువంటి తెలుగు ప్రజలందరినీ కూడా ఆలోచింపజేసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన జీవిత ధ్యేయంగా కృషి చేసిన మహానీయుడు ఈ సందర్భంగా జయశంకర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో డాక్టర్ జి శేఖర్, డాక్టర్ బి శ్రీదేవి, డాక్టర్ బి నాగేశ్వర్ రావు, డాక్టర్ ఎం వెంకటేశ్వర్ రావు, టి రాజు, బి సరిత, టి సురేందర్ డి వెంకటేశ్వర్లు టి యువ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# 14వ నెంబర్ బస్తి అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం

**ఇల్లందు, సూర్య (మెజర్ న్యూస్)–** స్థానిక 14వ నెంబర్ బస్తి అంగన్వాడి కేంద్రంలో శనివారం నాడు చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని విజయ వంతంగా నిర్వహించారు. అనంతరం అంతర్జాతీయ యోగ దినోత్సవం పురస్కరించుకొని చిన్నారులతో యోగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆశా కార్యకర్తలు బస్తీలోని జీరో నుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు టీకా వేశారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లులు, అంగన్వాడి సూపర్వైజర్, టీచర్, ఆయా, తదితరులు పాల్గొన్నారు.



# బుక్ స్టాల్స్‌పై చర్యలు తీసుకోవాలి

### నకిలీ బిల్లులను ఇచ్చిన పట్టించుకోని అధికారులు

### ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం

**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) –** ఇల్లందు పట్టణంలో పాఠ్యపుస్తకాల వ్యాపారాలు (బుక్ స్టాల్స్ యజమానులు)తమ ఇష్టానుసారంగా పాఠ్య పుస్తకాలను అధిక రేట్లకు విక్రయిస్తున్నారని క్షణమే విద్యాశాఖ అధికారులు వారిపై చర్యలు తీసుకోవాలని పి డి యస్ యూ ఇల్లందు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు బి.సాయి, ఎ.పార్థసారథీ కోశాధికారి గంగాధరి గణేష్ డిమాండ్ చేశారు. శనివారం పిడియస్‌యూ ఇల్లందు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పాఠ్యపుస్తకాల వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని ఇల్లందు మండల ఎంఈఓ ఉమాశంకర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీఎస్టీ పేరుతో పాఠ్యపుస్తకాల వ్యాపారాలు దందా కొనసాగిస్తున్నారని ఎమ్మార్పీ ధరలకు కాకుండా వారి ఇష్టానుసారంగా ధరలు నిర్ణయించుకొని ఎలాంటి నియంత్రణ లేకుండా తల్లిదండ్రులను మోసం3 చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి పాఠ్యపుస్తకాలు ఎమ్మార్పీ ధరలకే అమ్మాలని ఉన్నప్పటికీ నిబంధనలు ఖాతారు చేయకుండా విచ్చల విడిగా దోచుకుంటున్నారని అన్నారు. నర్సరీ నుండి పదవ తరగతి వరకు చదివే విద్యార్థుల వద్ద నుండి రూ 3వేల నుండి రూ 15వేల వరకు డబ్బులను లాగేసుకుంటున్నారని దీనితో పేద వర్గాలకు చెందినవారు వీరి దోపిడీని నియంత్రించే వారే లేరా అంటూ ఆవేదన చెందుతున్నారని తెలిపారు. వారు పాఠ్యపుస్తకాలు విక్రయించిన తర్వాత పెద్ద మొత్తంలో నగదు తీసుకొని వారి షాప్ పేరుతో కాకుండా ఎలాంటి ఆధారాలు లేని నకిలీ బిల్లులను కొనుగోలు చేసిన వారికి ఇస్తున్నారని అన్నారు. అనేకమంది తమ వద్ద డబ్బులు లేక ప్రతిరోజు కుప్పలు కుప్పలుగా బుక్ స్టాల్స్ చుట్టూ తిరిగి ధరలు అధికం కావడంతో పాఠ్యపుస్తకాలు కొనలేక తిరిగి వెళ్ళిపోతున్నారని తెలిపారు. పుస్తకాలపై లాభాల వేటలో ఉన్న వ్యాపారులను నియంత్రించి ప్రభుత్వ నిబంధనలకు లోబడి పాఠ్యపుస్తకాలు విక్రయించే విధంగా చర్యలు చేపట్టాలని వారు ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు.



# యోగాను దైనందిన జీవితంలో అలవాటుగా చేసుకోవాలి : ఎస్పీ రోహిత్ రాజు

### జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్‌లో యోగా తరగతులు

**కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్) –** యోగా ద్వారా పని ఒత్తిడి నుండి ఉపశమనం కలగడంతో పాటు సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని, ఆనందమయమైన జీవితానికి ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో అలవాటుగా చేసుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్లో యోగా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉంటూ ఆనందమైన జీవితానికి యోగా ఉపయోగపడుతుందని, వేల సంవత్సరాల నుండి యోగా భారత దేశ సంస్కృతిలో బాగంగా ఉండడం మనకు దక్కిన గొప్ప గౌరవమన్నారు. ప్రపంచ దేశాలు యోగా ప్రాముఖ్యతను తెలుసుకొని ప్రత్యేక గుర్తింపును ఇచ్చాయన్నారు. చేసే పనిపై శ్రద్ధ పెరుగుటకు, మానసిక ప్రశాంత కోసం యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని, ప్రతి ఒక్కరూ యోగాను దైనందిన జీవితంలో ఒక అలవాటుగా మార్చుకోవాలని అన్నారు. చిన్న పిల్లలకు డబ్బును కాకుండా యోగాను అందిస్తే సంపూర్ణ ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందని అన్నారు. ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బందితో యోగాసనాలు, ధ్యానం, శ్వాస పైన ధ్యాస, సూర్య నమస్కారాలు, ప్రాణాయామము తదితర ఆసనాలపై వాటి వలన కలిగే ప్రయోజనాల గురించి తెలిపారు. అనంతరం జూన్ 26 మాదక ద్రవ్యాల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని, రాష్ట్ర వ్యాప్తంగా వారం రోజుల పాటు నిర్వహించునున్న వారోత్సవాలను విజయవంతం చేయాలని, ప్రతి ఒక్కరూ మాదక ద్రవ్య రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని, యువత చెడు మార్గంలో మరలకుండా చైతన్యం చెయ్యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (ఆపరేషన్స్) నరేందర్, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి, ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, కొత్తగూడెం సబ్ డివిజన్ లోని పోలీస్ అధికారులు, ఆర్ఐలు, ఏఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# యోగతో శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగవుతుంది

### బిజెపి మండల అధ్యక్షుడు గాంధీ నాయక్

**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మండలపరిధిలోని లాలు తండాలో బిజెపి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ ఆధ్వర్యంలో శనివారం యోగా శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా ఆసనాలను ప్రదర్శించడంతో పాటు, యోగా ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేశారు. ఈ శిబిరం ద్వారా ఆరోగ్య సంరక్షణ, మానసిక శాంతి గురించి అవగాహన కల్పించేందుకు నాయకులు కృషి చేశారు. అనంతరం గాంధీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగా శిబిరంలో పాల్గొని, దాని ప్రయోజనాలను పొందాలని కోరారు. యోగ ఆసనాలను నిత్యం పాటించడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగవుతుందని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా, యోగాను జీవనశైలిలో భాగం చేసుకోవాలని, ఇది ఒత్తిడిని తగ్గించి జీవన నాణ్యతను పెంచుతుందని వివరించారు. ఈ యోగా శిబిరం ప్రజలలో యోగా పట్ల ఆసక్తిని పెంచడంతో పాటు, స్థానిక సమాజంలో ఆరోగ్య చైతన్యాన్ని ప్రోత్సహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాలోత్ మహాలక్ష్మి చిన్నారులు నాయకులు పాల్గొన్నారు.



# యోగాను ప్రతి ఒక్కరూ దిన చర్యగా అలవర్చుకోవాలి

### కమాండెంట్ శివ ప్రసాద్ రెడ్డి

**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్‌న్యూస్) –** మండలపరిధిలో చాతకొండలోని 6వ బెటాలియన్‌లో కమాండెంట్ డి.శివ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో,ది హార్ట్ అఫ్ లివింగ్ వారిచే అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమాండంట్ మాట్లాడుతూ పోలీసు ఉద్యోగ రీత్యా విధినిర్వహణలో ఒత్తిడినీ అధికమించిందుకు యోగ ఎంతగానో ఉపయోగపడుతుం దన్నారు. యోగాను ప్రతి ఒక్కరూ దినచర్యగా మలచుకుంటే ఎంతగానో మేలు జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ కమాండెంట్ డి.శ్రీనివాసరావు, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, బెటాలియన్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# రామచంద్ర ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాలలో యోగ దినోత్సవం

### ఉత్సాహంగా పాల్గొన్నా అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది



**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** శ్రీ రామచంద్ర ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్ మెంట్, ఎన్‌సిసి విభాగాల తరఫున ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు, ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా యోగ బోధకురాలు అరుణలత మాట్లాడుతూ యోగా శారీరక ఆరోగ్యాన్ని, మానసిక ప్రశాంతతను పెంపొందించడానికి ఎంతగానో ఉపయోగపడు తుందన్నారు. యోగాను మన జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డా. బి. వెంకన్న, ఎన్‌సిసి కోఆర్డినేటర్ డా. పూర్ణచంద్రరావు, డా. జి.మధు, డా.ఎ.వెంకటేశ్వర్లు, బి.అంజనీ దేవి, శ్రీలత,ఎన్ సి సి క్యాడెట్లు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం నూతన కమిటీ ఎన్నిక

### నూతన కమిటీ అధ్యక్షుడిగా లగడపాటి రమేష్ చంద్



**కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)–** లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా లగడపాటి రమేష్ చంద్, కార్యదర్శిగా కలవల చంద్రశేఖర్, కోశాధికారిగా శ్రీశైలం జయ కుమార్ లను ఎన్నుకున్నారు. అనంతరం జరిగిన నూతన సభ్యుల అభినందన సన్మాన సభలో సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యులు కోనేరు పూర్ణచంద్రరావు, మొర్రిశెట్టి. మోహన్ రావు, వర్ధన్ రావు మాట్లాడుతూ ఎంతోకాలంగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం సభ్యుడిగా, కార్యదర్శిగా రెండుసార్లు సేవలు అందించిన లగడపాటి రమేష్ చంద్ నూతన కమిటీకి అధ్యక్షుడిగా ఎన్నిక కావడం శుభ పరిణామం అన్నారు. లగడపాటి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు లయన్స్ సేవలను విస్తృతపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు జవహర్ రెడ్డి, షేక్. దస్తగిరి, బిక్కు లాల్, చెరకు. శ్రీనివాస్, మైనేని. మోహన్ రావు, వల్లబ్దాస్ దామోదర్ దాస్, కూర శ్రీధర్, కోనేరు నాగేశ్వరరావు, కే వెంకన్న, చంద్ర మధుసూదన్ రావు పాల్గొన్నారు.

# నూతన అంగన్వాడీ కేంద్ర ప్రారంభోత్సవం





**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని గట్టు మల్ల గ్రామపంచాయతీ పరిధిలో గంగమ్మ కాలనీలో నూతనంగా నిర్మించబడిన అంగన్వాడీ కేంద్ర భవనాన్ని శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ భవన నిర్మాణం టీం సంభవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, కన్స్ట్రక్షన్ స్పెషాలిటీస్ ఐటీ సర్వీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఆర్థిక సహకారంతో రూ 2లక్షలతో భవనాన్ని పూర్తి చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్వంచ ప్రాజెక్టు సీడీపీఓ లక్ష్మీ ప్రసన్న హాజరై, గ్రామస్థులతో కలిసి భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, “పిల్లల పౌష్టికాహారం, శారీరక మానసిక అభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. ఇటువంటి ఆధునిక సదుపాయాలతో కూడిన కేంద్రం గ్రామానికి ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, పిల్లల అభివృద్ధికి శ్రమించిన ప్రతిసంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తు తరం మంచి బుద్ధితో ఎదగాలంటే ఇలాంటి మంచి వనరులే పునాదిగా ఉంటాయని అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో టీం సంభవ ఫౌండేషన్ ప్రెసిడెంట్ సద్గురు,సభ్యులు పురుషోత్తం, సత్య ప్రసాద్, మధు, కన్స్ట్రక్షన్ స్పెషాలిటీస్ ఐటీ సర్వీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ తరఫున హరీష్ కుమార్, వికాస్ సింగ్, సూర్య ప్రకాష్,ప్రియా, శివాజీ,సెక్టార్ సూపర్వైజర్ శారద, అంగన్వాడీ టీచర్ జ్యోతి పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతి



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారికి సీఐటీయు ఆధ్వర్యంలో శనివారం ఆశ వర్కర్లు మండల కేంద్రంలో వినతిపత్రం సమర్పించారు. తెలంగాణ రాష్ట్రంలో కరోనా కాలం లో తమ ప్రాణాలకు సైతం తెగించి కరోనా వారియర్ లు పని చేసిన ఆశా వర్కర్లు తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల పర్యటనకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారికి సీఐటీయు ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు కలసి ముందుగా పూల మాలలు సత్కరించారు. అనంతరం తమ సమస్యల తో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని 29 చట్టాలను పునరుద్ధరించాలని ఆశా వర్కర్లను కార్మిక చట్టాల పరిధిలోకి తేవాలని ఆశ వర్కర్లకు స్థిర వేతనం 26000 ఇవ్వాలని సామాజిక భద్రత కల్పించాలని ఆశ వర్కర్లను మూడో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారికి సమర్పించారు. అనంతరం జూలై 29న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సంబంధించిన నోటీసుని పిహెచ్సి డాక్టర్ సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యురాలు వజ్జ సుశీల, గుండాల మండల సీహెచ్సి నాయకురాళ్ళు ఆదిలక్ష్మి, రమాదేవి, ఈశ్వరి ,విజయలక్ష్మి, వినోద, తోలం లక్ష్మి, వీరభద్రమ్మ, ఏ రాధ, సోమక్క, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 23న జూలూరుపాడులా ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)–** ఈనెల 23 వ తేదీ మండల కేంద్రంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలొ వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు ఇవ్వడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంగీలాల్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలొ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,మండల కాంగ్రెస్ నాయకులు,అనుబంధ సంఘ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు,పార్టీ కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలోహాజరై విజయవంతం చెయ్యాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి ఆర్యవైశ్య కళ్యాణ మండపం వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని మంగీలాల్ నాయక్ పేర్కొన్నారు.

# నూతన మార్చరీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ



**అశ్వారావుపేట రూరల్, సూర్య ( మేజర్ న్యూస్) –** అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని పెరాయిగూడెం గ్రామంలో ఉన్న ప్రభుత్వ సామాజిక ఆరోగ్య వైద్య కేంద్రం వరణంలో నూతనంగా నిర్మించిన మార్చురీ భవనాన్ని స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా అదే ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులను స్వయంగా పరిశీలించారు. పనుల పురోగతిని ఇంజినీరింగ్ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలుశాఖల అధికారులు మరియు మండల కాంగ్రెస్ నాయుకులు జూపల్లి రమేష్, మొగళ్లపు చెన్నకేశ్వరావు, తుమ్మా రాంబాబు, జేష్ట సత్యనారాయణ, నార్లపాటి రాములు, అల్లాడి వెంకట రామారావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

### మండలంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన



**అశ్వారావుపేట రూరల్, సూర్య ( మేజర్ న్యూస్)** మండలంలో పలు గ్రామాలలో సుడిగాలి పర్యటన చేసిన స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ. గ్రామాలలో నిర్మించిన ప్రభుత్వ భవనాలు, సిసి రోడ్లు, డ్రైనేజీలు, మొదలగు అభివృద్ధి పనులకు సంబంధించిన అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ గ్రామాల అభివృద్దే లక్ష్యంగా రేవంత్ రెడ్డి సర్కార్ పనిచేస్తుందన్నారు. పార్టీలకు అతీతంగా కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన అందిస్తుందని అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధికి తన శక్తికి మించి పనిచేస్తున్నానని తెలిపారు. తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి నిరంతరం ప్రజా సంక్షేమం కోసం పని చేస్తున్నానని జారే అన్నారు. రాబోయే రోజుల్లో అత్యధిక నిధులు తెచ్చి అశ్వారావుపేట నియోజవర్గం అభివృద్ధికి పనిచేస్తానని తెలిపారు. ఎమ్మెల్యే పర్యటన సందర్భంగా గ్రామ గ్రామాన కాంగ్రెస్ కార్యకర్తలు, స్థానికులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# త్రివేణి స్కూల్ లో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం




**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** కొత్తగూడెం త్రివేణి స్కూల్ విధ్యార్థిని, విద్యార్థులు 11వ అంతర్జాతీయ యోగా దినోస్తవాన్ని శనివారం ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీనివాస్ సింగ్ మాట్లాడుతూ అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన యోగా పుట్టింది మన దేశంలోనే అని యోగాను అందించిన పతంజలి మహర్షి భారతీయుడని తన తన గౌరవార్ధం జూన్ 21వ తేదీని ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ యోగా దినోత్సవంగా గుర్తించిందని తెలిపారు. యోగా చేయడం వలన శ్వాస, నిద్రను, నియంత్రించి మానసికంగా ప్రశాంతంగా ఉండి, ప్రతి పనిని ఆలోచనాత్మకంగా చేయగలరన్నారు. ఈ సందర్భంగా యోగా గురువు గుమలాపురం సత్యనారాయణ ఆధ్వర్యంలో పిల్లలకు నమస్కారాసనం, అర్ధచంద్రాసనం, పద్మాసనం, మొదలగు ఆసనాలను నేర్పించారని తెలిపారు. అలాగే తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి వేడుకను కూడ ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా యోగా గురుపు గుమలాపురం సత్యనారాయణను త్రివేణి పాఠశాల డైరెక్టర్స్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, గొల్లపూడి జగదీశ్, సి.ఆర్.ఓ. కాట్రగడ్డ మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ సింగ్, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య అభినందించారు.

# సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో ఆన్ క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్



**– విజన్ టెక్ అకాడమీ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో..**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్ :**

స్థానిక సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో ఆన్ క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ నిర్వహించడం జరిగిందని ఈ ఇంటర్వ్యూలకు బి టెక్ చివరి సంవత్సరం చదువుతున్నఅన్నీఇంజనీరింగ్ బ్రాంచీల విద్యార్థినీ, విద్యార్థులు 152 మంది హాజరుఅయ్యారని కళాశాల ట్రైనింగ్%ు%ప్లేస్ మెంట్ ఆఫీసర్ డాక్టర్: డియన్ వి కృష్ణారెడ్డి తెలిపారు. ఈ రిక్రూట్మెంట్ డ్రైవ్ విజన్ టెక్ అకాడమీ ప్రైవేట్ లిమిటెడ్ అనే కంపెనీ హైదరాబాద్ నుంచి వచ్చిన కంపెనీ ప్రతినిధులు యం.వంశీకృష్ణ కో–ఫౌండర్, నీల్ కమల్ సీనియర్ హెచ్ఆర్ మేనేజర్, కె.రాజ్ లక్ష్మి హెచ్ ఆర్ జనరలిస్ట్, యన్.రీతిక బి డి ఎ లు నిర్వహించడం జరిగింది. యం.వంశీకృష్ణ కో–ఫౌండర్ కంపెనీ ప్రొఫైల్ ను వివరిస్తూ ఈ క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ ను రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్, మౌఖిక ఇంటర్వ్యూల ద్వారా విజన్ టెక్ అకాడమీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి మొత్తం 12మందిని విద్యార్థినీ, విద్యార్థులను ఉద్యోగాలకు ఎంపికచేయటం జరిగింది. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థినీ, విద్యార్థులు హైదరాబాద్ లో బిజినెస్ డెవలప్మెంట్ అసోసియేట్ గా ఉద్యోగం చేయవలసి ఉంటుంది. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థినీ, విద్యార్థులకు జీతం సంవత్సరానికి రూ :3,50,000–8లక్షలు (మూడు లక్షల యాభై వేల నుంచి 8 లక్షల వరకు) ఇవ్వటంతో పాటు టి ఏ, డీ ఏ ,నివాసయోగ్యమైన క్వార్టర్స్ ఇవ్వటం జరుగుతుందని యం.వంశీకృష్ణ కో–ఫౌండర్ చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్:వూటుకూరి.శేషారత్నకుమారి విద్యార్థినీ, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుతం పలు ప్రముఖ కార్పొరేట్ కంపెనీలు, సంస్థలు ప్రతిభావంతులైన విద్యార్థినీ, విద్యార్థులను ఒడిసి పట్టుకునేందుకు అనుసరిస్తున్న విధానమే క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ లు, క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ పరంగా ఇప్పుడు యువత ముందు ఎన్నో అవకాశాలు మరెన్నో మార్గాలు అందుబాటులో ఉన్నాయి. కానీ విద్యార్థుల్లో అధిక శాతం మందికి వీటి పట్ల సరైన అవగాహన లేకపోవడంతో అవకాశాలను అందుకోలేకపోతున్నారు. ఇటీవల కాలంలో కార్పొరేట్ కంపెనీలు, సంస్థలు క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ లకు ప్రాధాన్యత ఇస్తున్నాయి. దీనికి ప్రధాన కారణం ప్రతిభావంతులు ఎక్కడున్నా గుర్తించి వారిని ప్రోత్సహించాలని ఉద్దేశమే. ఇలాంటి పరిస్థితుల్లో ప్రతిభవంతులు క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ లపై విద్యార్థినీ, విద్యార్థులు అవగాహన పెంచుకొని కంపెనీల, సంస్థల ఆఫర్లను అందిపుచ్చుకోవాలని కోరారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త,విద్యాధికులు, హెటిరో ఫార్మాస్యూటికల్ కంపెనీ అధినేత,రాజ్యసభ సభ్యులు మరియు సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ బండి.పార్థసారథిరెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి.అన్విద, కళాశాల సెక్రటరీ అండ్ కస్పాండెంట్ దాసరి .ప్ర భాకర్ రెడ్డి వర్చువల్ గా మాట్లాడుతూ విద్యార్థినీ,విద్యార్థులకు అభినం దనలు తెలియజేసారు. కళాశాల ప్రిన్సిపాల్ వూటుకూరి. శేషారత్న కుమారి ,కళాశాల ట్రైనింగ్ ప్లేస్ మెంట్ ఆఫీసర్ డాక్టర్:డియన్ వి కృష్ణారెడ్డి,అన్నీఇంజనీరింగ్ బ్రాంచీల విభాగాధిపతులు, క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ ల కో అర్డినేటర్స్ మొదలగువారు విద్యార్థినీ, విద్యార్థులను పాల్గొని అభినందించారు.

# అరుణాచలం కు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్ ఏర్పాటు

**– డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి .**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

అరుణాచల పుణ్యక్షేత్ర దర్శిని పేరుతో జూలై 8 సాయంత్రం ఏడు గంటలకు సత్తుపల్లి డిపో నుండి అరుణాచలం సూపర్ లగ్జరీ బస్సు ఏర్పాటు చేసినట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి తెలిపారు. శనివారం డిపో మేనేజర్ కార్యాలయం నందు కరపత్రాలను విడుదల చేసిన అనంతరం ఆమె మాట్లాడుతూ అరుణాచలం కు జూలై 7న సాయంత్రం ఏడు గంటలకు సత్తుపల్లి డిపో నుండి సూపర్ లగ్జరీ బస్సు బయలుదేరి మార్గమధ్యంలో కాణిపాకం, గోల్డెన్ టెంపుల్ దర్శనానం తరం పదో తేదీ పౌర్ణమి రోజు అరుణాచలం చేరుకుని గిరి ప్రదక్షిణ అనంతరం సత్తుపల్లి బస్సు బయలుదేరుతుంది అని ఆమె అన్నారు. ఇందుకుగాను పెద్దలకు చార్జీ 5000 రూపాయలు, పిల్లలకు చార్జీ



2510 రూపాయలు గా నిర్ణయించినట్లు ఆమె తెలిపారు. ఆన్లైన్ రిజర్వేష న్ కొరకు టీజీ టి జీ ఎస్ ఆర్ టీ కి బస్. ఇన్ లో లాగిన్ అయి 99 599 సర్వీస్ నెంబర్ తో రిజర్వేషన్ చేసుకోవచ్చు అని అన్నారు. ఇతర ఖర్చులు అన్నీ భక్తులే భరించాలి అని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. మరిన్ని వివరాలకు 9866619189, 9542698518 సంప్రదించాలి అని కోరారు. భక్తులందరూ ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి కోరారు.

# అసెంబ్లీ ఆవరణలో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం ఏర్పాటు చేయాలి



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఆవరణలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని సృజన సాహితీ సమాఖ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. జయశంకర్ 14వ వర్ధంతి కార్యక్రమాన్ని సత్తుపల్లి లోని సృజన కార్యాలయంలో శనివారం నిర్వహించారు. జయశంకర్ చిత్రపటానికి విద్యార్థులతో కలసి సృజన నిర్వహకులు పుష్పాలతో నివాళి ఘటించారు.ఈ సందర్భంగా సృజన ప్రధాన,ప్రచార కార్యదర్శులు రామకృష్ణ, మధుసూదన రాజు లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఆవరణలో జయశంకర్ సార్ విగ్రహాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరారు.తెలంగాణ భావజాల వ్యాప్తికి కృషిచేసి ప్రజల హృదయాలలో తెలంగాణ జాతిపితగా సుస్థిర స్థానాన్ని పొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో సృజన నిర్వాహకులు పసుపులేటి నాగేశ్వరరావు, పల్లం పిచ్చయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# 15వ బెటాలియన్‌లో ఘనంగా ప్రపంచ యోగా దినోత్సవం

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



శనివారం నాడు 15వ ప్రత్యేక పోలీసు పటాలము బి.గంగారం, సత్తుపల్లి నందు ఘనంగా ప్రపంచ యోగాదినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పటాలపు కమాండెంట్ ఎన్ .పెదబాబు మరియు హార్ట్ ఆఫ్ లివింగ్ సంస్త వారు వెంకట్ రెడ్డి , వెంకట్ , సత్తుపల్లి విశ్వశాంతి స్కూల్ ప్రిన్సిపల్ నాగేశ్వరరావు , స్కూల్ పిల్లలు పాల్గొని ప్రస్తుతం సమాజములో యోగా ప్రాముఖ్యతను వివరించారు. యోగా వలన శారీరకంగా మరియు మానసిక ఉల్లాసంగా ఉండేందుకు ఎంతగానో ధోహదపడు తుందని వివరించారు అంతేకాకుండా ఆరోగ్యంగా ఉండాలంటే నిత్యం యోగా చేయాలన్నారు. ఈ కార్యక్రమములో పాల్గొన్న అధికారులు , సిబ్బంది యోగా చేయటం జరిగింది. ఈ కార్యక్రమానికి పటలపు అదనపు కమాండెంట్ ఏ.అంజయ్య మరియు అదనపు కమాండెంట్ ఎస్ డి .రంగారెడ్డి పటాలపు అర్ ఐ లు, అర్ ఎస్ ఐ లు పటాలపు ఇతర అధికారులు మరియు సిబ్బంది మరియు ఔట్ సోర్సింగ్ సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు.

# తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం పార్టీ కార్యకర్తలు కృషి చేయాలి

## :– తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు





**వైరాసూర్యామేజర్ న్యూస్:–**

వైరా మండలం ఖానాపురం గ్రామంలో స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహాన్ని తెలుగుదేశం పార్టీ పోలీట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు,పార్టీ జాతీయ అధికార ప్రతినిది టీ టీ డి బోర్డు డైరెక్టర్ నన్నూరి నర్సిరెడ్డి, ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ పార్టీ ఉపాధ్యక్షులు వాసిరెడ్డి రామనాథం ఆవిష్కరించారు ఈ సందర్భంగా వైరా మండల కేంద్రం నుంచి ఖానాపురం గ్రామం వరకు పార్టీ నాయకులు కార్యకర్తలు మోటార్ సైకిల్ కార్ల ర్యాలీ చేపట్టారు ఈ సందర్భంగా జరిగిన సభలో బక్కని నరసింహులు టిటిడి బోర్డు డైరెక్టర్ నర్సిరెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నంద మూరి తారక రామారావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తెలుగువారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన మహానుభావుడని కొనియాడారు తెలుగుదేశం పార్టీని స్థాపించి 9 నెలల కాలంలోనే అధికారంలోకి తీసుకువచ్చారని నిరుపేదల సంక్షేమం కోసం ఆయన తీసుకువచ్చిన సంక్షేమ పథకాలు ప్రజల హృదయాలలో నిలిచిపోయాయని అన్నారు ఆయన పథకాలను నేటి ప్రభుత్వాలు కొనసాగించటం అభినందనీయమని అన్నారు తెలుగుదేశం పార్టీని మరల రాష్ట్రంలో పూర్వ వైభవం తీసుకువచ్చే ందుకు పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని కోరారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ బలోపేతం కోసం గ్రామ పట్టణ స్థాయిలో పార్టీ కార్యకర్తలు నిరంతరం కృషి చేయాలని కోరారు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో వచ్చే ఎన్నికల నాటికి పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు కృషి చేయాలని కోరారు తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అత్యధిక సభ్యత్వ నమోదు కలిగి ఉందని తెలిపారు పార్టీలో పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని



అన్నారు ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ తెలుగుదేశం పార్టీ వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ చెరుకూరు చలపతిరావు, మండల అధ్యక్షులు సురేందర్, వైరా పట్టణ అధ్యక్షుడు బొల్లినేని శ్రీనివాసరావు, తాత సుధాకర్, ఖానాపురం గ్రామ శాఖ అధ్యక్షులు పెద్దపోలు రామకృష్ణ, గాలి రామకృష్ణ కట్ట రంగారావు, వీరపు నేని కిషోర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి, ఎస్ కే రఫీ, మౌలాలి, తెలుగు మండల అధ్యక్షుడు పత్తిపాటి సురేష్, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి పేదవాడికి ఇల్లు ఇచ్చిన తర్వాతనే ఓట్లు అడగటానికి వస్తా...





- గత ప్రభుత్వం బొమ్మ ఇల్లు చూపించి మాయమాటలు చెప్పి రెండుసార్లు అధికారంలోనికి వచ్చింది..
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపడిన తర్వాత బోధన, బోధనేతర సిబ్బంది సమస్యలను పరిష్కరిస్తాం..
- పోడు వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్న వారిని అధికారులు ఇబ్బందులకు గురి చేయొద్దు...
- పినపాక నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రూ 225 కోట్లు..
- రూ 110 కోట్ల రూపాయలతో ఆళ్లపల్లి నుండి అని శెట్టిపల్లి రహదారుల నిర్మాణం..
- గుండాల, ఆళ్లపల్లి మండలాల పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.

గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–అర్హులైన ప్రతి పేదవాడికి ఇల్లు ఇచ్చిన తర్వాతనే మళ్లీ ఓట్లు అడగటానికి ప్రజల వద్దకు వస్తానని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం పినపాక నియోజకవర్గం పర్యటనలో భాగంగా గుండాల ఆళ్లపల్లి మండలాల్లో మంత్రి విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ఐటిడిఏ పిఓ రాహుల్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ పర్యటనలో భాగంగా గుండాల మండలం జగ్గు తండా గ్రామం నుండి లక్ష్మీదేవి పల్లి వరకు రెండు కోట్ల 50 లక్షల రూపాయలతో నిర్మించిన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఆళ్లపల్లి మండలం ఆళ్లపల్లిలో నూతనంగా మూడు కోట్ల 35 లక్షల రూపాయలతో నిర్మించిన కస్తూరిబా గిరిజన బాలికల పాఠశాల, వసతి గృహం, 82 లక్షల రూపాయలతో నిర్మించిన ప్రహరీ గోడను మంత్రి ప్రారంభించారు. అనంతరం ఆళ్లపల్లి మండలంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులైన బత్తిని శ్రీలత ఇంటి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్ల 227 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. గుండాల మండలం మామ కన్ను గ్రామంలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 20 లక్షల నిర్మాణ వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని మంత్రి ప్రారంభించారు. గుండాల మండలం లింగగూడెం గ్రామం లో చీమల గూడెం ఆర్ అండ్ బి రోడ్డు నుండి ఇప్పల గుంపు వరకు కోటి రూపాయల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం గుండాల మండలంలో చిన్న ముత్తయ్య ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి గుండాల మండల పరిషత్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు 16 మందికి మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ పర్యటనలో మంత్రి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమాన్ని విస్మరించిందని, పేద తల్లిదండ్రులకు వారి పిల్లలను చదివించాలని కోరిక ఉన్నప్పటికీ చదివించుకోలేని దుస్థితి గత ప్రభుత్వం కల్పించిందన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన తర్వాత అత్యాధునిక సదుపాయాలతో పేదవాడి పిల్లల భవిష్యత్తు ఆశయాలు నెరవేర్చే విధంగా పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామని మంత్రి అన్నారు. బోధన, బోధనేతర సిబ్బంది తక్కువ వేతనాలతో ఇబ్బంది పడుతున్నారని తమ దృష్టికి వచ్చింది అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపడిన తర్వాత కచ్చితంగా వారి సమస్యలను నెరవేర్చుతామని హామీ ఇచ్చారు. గత సంవత్సరంలో పదవ తరగతి లో 100 శాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషిచేసిన ఆళ్లపల్లి కస్తూరి బా గిరిజన వసతి గృహ పాఠశాల సిబ్బందిని మంత్రి అభినందించారు. సిబ్బందికి కావలసిన అన్ని సౌకర్యాలు ప్రభుత్వం చూసుకుంటుందని, పేద విద్యార్థులు వారి భవిష్యత్ ఆశయాలను సాధించే విధంగా విద్య నేర్పించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించవలసిందిగా అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ప్రభుత్వం గిరిజన సంక్షేమానికి, అబ్బా మారుమూల గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. గత ప్రభుత్వం పేదోడి కష్టాలను పట్టించుకోలేదన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగు పరుస్తూనే, గత ప్రభుత్వం చేపట్టిన మంచి కార్యక్రమాలను కొనసాగిస్తూ, ఈ ఇందిరమ్మ ప్రభుత్వం పేదల సంక్షేమానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ 500 కే గ్యాస్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, పేదవారికి మెరుగైన వైద్య సహాయం కోసం 10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ అమలు, పేద విద్యార్థుల సంక్షేమానికి 40 శాతం మిస్ చార్జీల పెంపు, విద్యార్థుల కాస్మోటిక్ ఛార్జీలు 200 శాతం పెంచింది ఈ ఇందిరమ్మ ప్రభుత్వమే అని మంత్రి స్పష్టం చేశారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వని విధంగా ఈ రాష్ట్రంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టామన్నారు. రైతు పండించిన పంటకు మద్దతు ధర చెల్లిస్తూనే సన్నవడ్లకు 500 రూపాయల బోనస్ ఇచ్చిన ఘనత ఈ ఇందిరమ్మ ప్రభుత్వానిది అని మంత్రి అన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో 17 వేల కోట్ల రైతు రుణమాఫీ చేస్తే ఈ ఇందిరమ్మ ప్రభుత్వం కేవలం 10 నెలల్లో రూ 21 వేల కోట్ల రుణమాఫీ చేసిందన్నారు. రైతుబంధు ద్వారా గత ప్రభుత్వం ఎకరానికి రెండు పంటలకు రూ 10వేలు ఇస్తే ఈ ప్రభుత్వం రూ 12వేలు రైతు భరోసా ఇస్తుందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో బొమ్మ ఇళ్లను చూపించి ప్రజలకు మాయమాటలు చెప్పి రెండు సార్లు అధికారంలోకి వచ్చిందని, పేదల సొంతింటి కలను నెరవేర్చే విధంగా ఇందిరమ్మ ప్రభుత్వం మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇండ్లకు ప్రతి ఇంటికి ఐదు లక్షల రూపాయల చొప్పున ఇస్తుందన్నారు. పినపాక నియోజకవర్గం లో 4,500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయగా వాటికై 225 కోట్ల రూపాయలను కేటాయించామన్నారు. ఇంకా మూడు విడతల్లో అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, చేసిన తర్వాతనే ఓట్లు అడగటానికి వస్తామన్నారు. ఆడబిడ్డ లేదా ఏ పేదవాడు ఇల్లు రాలేదని అసంతృప్తి చందనవసరం లేదని అర్హులైన ప్రతి పేదవాడికి విడతలవారీగా ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని ఇది ఆరంభం మాత్రమే అని మంత్రి తెలిపారు. పినపాక నియోజకవర్గం అభివృద్ధిలో భాగంగా ఆళ్లపల్లి నుండి అనిశెట్టిపల్లి వరకు 36 కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి 110 కోట్ల నిర్మాణ వ్యయంతో వచ్చే నెలలో టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామన్నారు. రేగళ్ల నుండి మర్కోడు డబుల్ రోడ్డు నిర్మాణం, ఆళ్ల పల్లి మండలం నుండి కొత్త వెంకటాపురం త్రీఫేస్ కరెంటు లైన్ లో మంజూరు చేపడతామన్నారు. ఆళ్లపల్లి కేంద్రంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయవలసిందిగా విజ్ఞప్తులు వచ్చినందున అధికారులు ఈ ప్రాంతంలో ఎంతమంది విద్యార్థులు ఉన్నారో చూసి 100 మంది కంటే ఎక్కువ విద్యార్థులు ఉంటే వెంటనే కాలేజీ స్థాపనకు చర్యలు చేపట్టవలసిందిగా కలెక్టర్ ను ఆదేశించారు. గిరిజన ప్రాంతంలో తరతరాల నుండి పోడు వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న గిరిజనులు, గిరిజనేతరులను అటవీ శాఖ అధికారులు, ఇతర అధికారులు ఇబ్బంది పెట్టవద్దని మంత్రి ఆదేశించారు. పేదల కష్టం తీర్చడానికి ఏర్పడిన ఈ ప్రభుత్వంలో ఎంతో కాలం నుండి సాగు చేస్తున్న వారికి ఇటువంటి ఇబ్బందులు కలగా చేయవద్దని ఏదైనా సమస్యలు ఉంటే కలెక్టర్ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తారని మంత్రి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు బలరాం నాయక్, పినపాక శాసనసభ్యులు వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీవో రాహుల్, ఎస్పి రోహిత్ రాజ్, డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి బి అయోధ్య, కాంగ్రెస్ పార్టీ గుండాల మండల అధ్యక్షులు ముత్యమాచారి, ఆళ్లపల్లి మండల అధ్యక్షులు రామ నరసయ్య, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తరుణ్ రెడ్డి, ఎస్కె ఖదీర్, ధారా అశోక్, బుచ్చయ్య, చాట్ల పద్మ, అతహర్, శ్రీకాంత్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. మంత్రి పర్యటన నేపథ్యంలో అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గుండాల సీఐ రవీందర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బలగాలతో పటిష్ట బందోబస్తు నిర్వహించారు.

## నవోదయ సీటు సాధించిన సాయి ఎక్సలెంట్ స్కూల్ విద్యార్థి విశ్వసన్నిధ్

### విద్యార్థిని అభినందించిన తహశీల్దార్ టి శ్రీనివాస్



**జూలూరు పాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండలం కేంద్రంలోని సాయి ఎక్సలెంట్ స్కూల్ విద్యార్థి విశ్వసన్నిధ్ జవహర్ లాల్ నవోదయ స్కూల్ లొ సీటు సాధించాడు. నవోదయలో సీటు సాధించిన విశ్వసన్నిధ్‌ను జూలూరుపాడు తహశీల్దార్ టి శ్రీనివాస్ అభినందించారు. విద్యార్థు లకు ఉత్తమ శిక్షణ అందించిన సాయి ఎక్సలెంట్ స్కూల్ యాజమాన్యాన్ని, ఉపాధ్యాయులను ప్రత్యేక అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో జరిగే పోటీ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని, సాయి ఎక్సలెంట్ స్కూలు మరెన్నో విజయాలు సాధించాలని తహశీల్దార్ ఆకాంక్షించారు. సాయి ఎక్సలెంట్ డైరెక్టర్ హుస్సేన్ మాట్లాడుతూ సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధిస్తూ,జిల్లా స్థాయిలో అత్యుత్తమ స్కూల్ గా పేరు గడించినందుకు సంతోషంగా ఉందన్నారు.తమకు పూర్తిస్థాయిలో సహకరిస్తున్న విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు,ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఆరెబోయిన కృష్ణ ప్రసాద్ (కెపి), ఆర్ఐ సిహెచ్. ఆదినారాయణ, ఉపాధ్యాయులు అశోక్,నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## మానవ జీవన విధానంలో మమేకమైనది యోగ– జి.యం కృష్ణయ్య



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్) –** అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా స్థానిక జీఎం కార్యాలయం ఆవరణలో యోగ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకలలో ముఖ్య అతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ వి.కృష్ణయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10 వసంతాలు పూర్తి చేసుకుని 11వ వసంతంలో అడుగుపెడుతు యోగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామనీ అన్నారు. ప్రతి ఒక్కరు తమ వ్యక్తిగత జీవితాల్లో ఆరోగ్యాన్ని ఆనందాన్ని నింపుకుంటున్నాయి. జూన్ 21 యోగా దినోత్సవం ఒక్కరోజు మాత్రమే కాకుండా ప్రతిరోజు చేస్తే యోగాసనాలు వేయడంతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని యోగాతో శారీరక మానసిక ఆరోగ్యంతో పాటు వ్యక్తిత్వ వికాసం పెంపొందుతుందాని అన్నారు. యోగ అనేది నిత్యజీవితంలో భాగమైపోవాలనీ, మనిషి ఉన్న 24 గంటల సమయంలో శరీరం కోసం మనసు ఉల్లాసం కోసం కొంత సమయం కేటాయించాలనీ,నేటి ఉరుకులు పరుగుల జీవితంలో మనిషి జీవితం యాంత్రికమే కాబట్టి మనసు ప్రశాంతత లేకపోతే ఎంతటి గొప్ప వ్యక్తి అయినా ఎంతటి వ్యాపారి అయినా తన ఉన్న రంగంలో రాణించడం అంత సులువు కాదు కాబట్టి మనిషి తన ప్రయాణం ఎటువైపు వెళుతున్నప్పటికీ ఎంత సంపాదిస్తున్నప్పటికీ ఏది సాధిస్తున్నప్పటికీ యోగ తప్పనిసరిగా చేసుకుంటే మంచిది యోగ ప్రతి ఒక్కరూ నిబద్ధతతో అలవాటు చేసుకోవాలన్నారు. మనిషి శారీరక మానసిక ఆధ్యాత్మిక కోణాలన్నింటినీ సంయోగపరచి స్థిరమైన సంతృప్తికరమైన ఆరోగ్యవంతమైన జీవితాన్ని సాధించడానికి దోహదం చేసేది యోగ అని అన్నారు.చాలామందికి యోగా అంటే యోగాసనాలు అనే తెలుసు కానీ యోగ అనేది ఋగ్వేద కాలం నుంచి ప్రస్తావనలో ఉందని ప్రస్తుత కాలంలో యోగ సాధన వల్ల మానసిక శరీరక ఆరోగ్యాన్ని పొందవచ్చు అనే విషయం గ్రహించి చాలామంది ఆచరిస్తున్నారని అన్నారు. యోగ ద్వారా ఏకాగ్రత సాధించి పరతత్వ సానిద్యాన్ని పొంది, తను అంతరంగంలోనే సాధకుడు సమస్త విశ్వాసాన్ని దర్శిస్తాడని ఆశ ధర్మం చెబుతుందని యోగ సాధనలో శ్రీయ సామర్థ్యం పెరుగుతుందని శరీర ఆకృతుని మెరుగుపరుస్తుందని బరువు తగ్గడానికి గుండె బలోపేతం కావడానికి ఆత్మవిశ్వాసం పెరగడానికి దోహదపడుతుందనిఅన్నారు .రోజుకు కనీసం 30 నిమిషాల పాటు యోగ చేస్తే చాలావరకు జబ్బుల నుంచి దూరంగా ఉండవచ్చు అని పని ఒత్తిడి నుండి ఉపశమనం పొందవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో యస్వోటు జియం రామస్వామి, ఇ.జి.యం గిరిధర్ రావు, ఏరియా ఇంజనీర్ ఆర్.వి నరసింహ రాజు, అధికారుల సంఘం నుండి బోడ నాగేశ్వర రావు, ప్రాతినిధ్య సంఘం పిట్ కార్యదర్శి జి.యాదగిరి ఇతర ఉన్నత అధికారులు, ఉద్యోగులు, కాంట్రాక్టు ఉద్యోగులుతదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ కిడ్జ్‌లో యోగాసనాలతో జోష్











**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్**

ప్రపంచ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని శనివారం స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో యోగాసనాలతో జోష్ నిండింది. పాఠశాల చిన్నారులు పలు రకాల యోగాసనాలు చేస్తూ అందరిని అబ్బురపరిచారు. 12 రకాల సూర్య నమస్కారాల భంగిమలు చేస్తూ చిన్నారులు ఆకట్టుకున్నారు. ఉచ్వాస నిస్వాసలతో ప్రాణాయామం , ముద్రలు, ధ్యానం నిర్వహించిన చిన్నారులు పాఠశాల ఆవరణంలో ఉత్సాహంగా గడిపారు. యోగా దినోత్సవం ప్రాముఖ్యతను వివరిస్తూ పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ విశ్వం అంతటికి మన దేశం అందించిన గొప్ప బహుమానం యోగా అని తెలిపారు. ప్రతిరోజు యోగా చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందన్నారు. యోగాసనాలతో శారీరక దృఢత్వం, ప్రాణాయామం, ధ్యానంతో మానసిక ఉత్సాహం పెరిగి నిత్య ఆరోగ్యాన్ని కలిగి ఉంటామని తెలియజేశారు. తమ పాఠశాల చిన్నారులు ఆనందోత్సవాలతో యోగాసనాలు చేయడం వారికి యోగ పట్ల ఉన్న ఉత్సాహాన్ని తెలియజేస్తున్నదని తెలిపారు.

ప్రపంచంలో 200 దేశాలలో యోగా దినోత్సవం నిర్వహించడం ద్వారా మన దేశ ఖ్యాతి ఇనుమడింప చేసిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, పాఠశాల ప్రిన్సిపాల్ , ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.











# రెజొనెన్స్ శ్రీనగర్‌లో అంతర్జాతీయ యోగాడే

**-విద్యార్థి దశలోనే ఏకాగ్రత, కమశిక్షణ, దేశభక్తి అలవరుచుకోవడానికి యోగ చక్కటి మార్గం**

**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్**






స్థానిక శ్రీనగర్ కాలనీ రెజొనెన్స్ స్కూల్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని యోగా ఆసనాలు విద్యార్థుల కోలాహలంతో యోగా డేను ఘనంగా నిర్వహించడం జరిగింది. పాఠశాల డైరెక్టర్ కొండా శ్రీధర్ రావు పాల్గొని, మాట్లాడుతూ 21.06.2015 నుండి ప్రతి సంవత్సరం అంతర్జాతీయ యోగా డే ను నిర్వహించుకుంటున్నామనీ, యోగా ద్వారా ఏకాగ్రత క్రమశిక్షణ ఏవిధంగా మెరుగు పరుచుకోవచ్చో విపులంగా వివరించారు. యోగా అనేది 5000 సంవత్సరాల నుండి భారత దేశంలో ఉన్న జ్ఞానము అంతర్భాగమనీ, యోగా మతమునకు సంబంధించినది కాదు ఇది ఒక జీవన విధానం మనిషి అంతర్గత శక్తులను నియంత్రించుకుంటూ ఆనందం, ఆరోగ్యంతో జీవించడం. నిజానికి మానవుని అనంతమైన మేధాశక్తి, ఆత్మశక్తి కలయిక అని అన్నారు. విజ్ఞానశాస్త్ర ప్రకారము యోగా అంటే పరిపూర్ణ జీవనసార విధానము అని విద్యార్థులకు యోగా ప్రాముఖ్యతను వివరించారు. యోగా వలన ఒత్తిడి, ఆందోళన, నిరాశ, నిస్పృహలను దూరం చేసి మానసిక, శారీరక ధృడత్వాన్ని పెంపొంది స్తుందంటూ రెజొనెన్స్ శ్రీనగర్‌లో యోగా టీచర్‌తో యోగా తరగతులు నిర్వహిస్తూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నామంటూ అంతర్జాతీయ యోగా డే శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాల డైరెక్టర్ కొండా కృష్ణవేణి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే యోగా మంచి ఆహారపు అలవాట్లను పాటించటం ద్వారా ఆరోగ్యవంతమైన జీవితం జీవిస్తూ ఉన్నత స్థాయిని అదిరోహించవచ్చని యోగాసనాలు శరీరానికి ఆరోగ్యాన్ని మంచి ఆకారాన్ని ధృఢత్వాన్ని, శక్తిని ఇస్తాయి. అందుకే పెద్దవారైనా, చిన్నవారైనా ఆసనాలు వేయటానికి ఇష్టపడతారు. సాధన చేస్తున్న కొద్ది ఆసనాల వెనుక ఉన్న అంతరార్థం బాగా అవగాహనకు వస్తుందని, అనతి కాలంలోనే యోగాని ప్రపంచమంతా గుర్తించి సంవత్సరంలో ఒక రోజును కేటాయించటం చాలా సంతోషం. ప్రతి రోజూ యోగా చేయటం వలన పిల్లలు, పెద్దలు అందరూ ఆరోగ్యవంతమైన జీవితం జీవిస్తారని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పి.వి.ఆర్.మురళీమోహన్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

# ఎస్సీ బాలుర హాస్టల్ (బి) నందు ఘనంగా యోగా డే

**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్**

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా, ఖమ్మం నగరంలోని ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహం (బి) నందు వసతి గృహ సంక్షేమ అధికారి కోటపాటి రుక్మారావు ఆధ్వర్యంలో యోగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రుక్మారావు మాట్లాడుతూ యోగా చేయడం వల్ల మనసు ప్రశాంతంగా ఉంటుందనీ శారీరకంగా దృఢంగా తయారవుతారని, ప్రతి విద్యార్థి యోగాను అలవాటు చేసుకోవాలని, హాస్టల్ నందు వారంలో ఒకరోజు తప్పనిసరిగా యోగ డే ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ విద్యార్థులతో పాటు నాలుగో తరగతి సిబ్బంది తిరుపతిరావు, నరేష్, వెంకన్న, విజయ్, తదితరులు పాల్గొన్నారు.



# యోగాతో మానసిక ప్రశాంతత: శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్.



**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్**

ఘనంగా శ్రీ చైతన్య ఇంటర్నేషనల్ ఒలంపియాడ్ పాఠశాలలో యోగా దినోత్సవం. యోగాతో మానసిక ప్రశంస చేకూరుతుందని తెలంగాణ శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని స్థానిక మమత హాస్పిటల్ నందిగల శ్రీ చైతన్య ఇంటర్నేషనల్ ఒలంపియాడ్ పాఠశాలలో శనివారం యోగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో మానసిక ఒత్తిడితో విద్యార్థులు సతమతం అవుతున్నారని, ఈ ఒత్తిడిని కేవలం కొన్ని నిమిషాల పాటు యోగాసనాలు చేయడం ద్వారా విద్యార్థులు అధికమించబోతున్నారు. పతంజలి మహర్షి ద్వారా భారత దేశంలో రూపుదిద్దుకుంటున్న యోగాను నేడు ప్రపంచంలోనే దాదాపు అన్ని దేశాలు అనుసరిస్తున్నాయన్నారు. ప్రతి ఒక్కరు ధైనందన జీవితాన్ని ఆహ్లాదంగా గడప వచ్చని ఆయన తెలిపారు విద్యార్థులు తెలుపు రంగుల దుస్తులు ధరించి పాఠశాల ప్రాంగణంలో యోగాసనాలు చేపట్టారు. ప్రణాయము త్రికోణ, వజ్ర, పర్వతాసనాలు విద్యార్థులకు యోగ గురువు నేర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్స్ టిఎల్ఎన్ శర్మ, జి నాగ ప్రవీణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్య యోగ త్రివేణి స్కూల్






ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖ యోగ శిక్షకులు మరియు ఆర్ట్ ఆఫ్ లివింగ్ సభ్యురాలు మమత విద్యార్థినీ విద్యార్థులు మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అందరి చేత సూర్య నమస్కారాలు ప్రాణాయామం వివిధ రకాల ఆసనాలు మరియు ధ్యానం సాధన చేయించారు. గత వారం రోజులుగా ప్రైమరీ, హైస్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు యోగా ట్రైనర్ ఆధ్వర్యంలో యోగాసనాలు నేర్పించారు. శనివారం ముగింపు కార్యక్రమం లో యోగా వలన మానవ మేదస్సు శారీరక, మానసిక దృఢత్వం కలిగి మానవుడు ఉన్నతంగా ఎదుగుతాడు.మానవ జీవితంలో యోగ యొక్క ప్రాముఖ్యత ఎలాంటిది యోగా ద్వారా మానవుని యొక్క మానసిక శారీరక వికాసం ఎలా జరుగుతుంది అనే అంశాలను త్రివేణి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులకు మధ్య ఆసనాలలో పోటీలు నిర్వహించారు పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ భారతీయ యోగ శాస్త్రం ప్రపంచానికి జీవన మార్గాన్ని నిర్దేశించిందని అన్నారు. కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న , ముస్తఫా,క్యాంపస్ ఇన్చార్జి ఛార్లెస్ , సందీప్ పాల్గొన్నారు.

# సైబర్ నేరస్తుడు అరెస్టు



ఖమ్మం (సూర్య బ్యూరో):

ఆన్లైన్ లో ట్రేడింగ్ మరియు ఇన్వెస్ట్మెంట్ లో డబ్బులు పెడితే ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి, సుమారు 1.62 కోట్ల రూపాయలు మోసం చేసిన కేసులో ఒకరిని ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు నాగర్ కర్నూల్ లో అరెస్టు చేసినట్లు ఖమ్మం సి.పి. సునీల్ దత్ గారు తెలిపారు. కేసు వివరాలలోకి వెళితే ఖమ్మం జిల్లాలోని బోనకల్ మండలానికి చెందిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ కి ఫోన్ చేసి ఆన్లైన్ లో ట్రేడింగ్ మరియు ఇన్వెస్ట్మెంట్ చేస్తే అధిక లాభాలు వస్తాయని ఆశచూపి వాట్సప్ మరియు ట్రేడింగ్ లింకుల ద్వారా సుమారు 1.62 కోట్ల రూపాయలు ఇన్వెస్ట్మెంట్ చేసి మోసపోయిన కేసులో కొంత డబ్బు అకౌంటికి వెళ్ళిన నేరస్తుడు అయిన నేనవత్ అఖిల్, 23 సం. ని గుర్తించి నాగర్ కర్నూల్ జిల్లాలో అరెస్టు చేసి ఖమ్మం సైబర్ క్రైం కోర్టులో హాజరు పరిచి, రిమాండ్ కి తరలించినట్లు తెలిపారు. ఇదే కేసులో గతంలోను నలుగురు నేరస్థులను అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించారు. ఈ కేసు విచారణలో ముఖ్య పాత్ర వహించిన సైబర్ క్రైం డి.ఎస్పీ సిహెచ్ ఆర్ వి ఫణిందర్ ని, ఎస్సై లు రంజిత్ కుమార్, విజయ్ కుమార్ మరియు సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఖమ్మం సి.పి సునీల్ దత్ అభినందించారు.

# అభివృద్ధి... సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### - అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు

### - తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి





ఖమ్మం (సూర్య బ్యూరో):

: పేద బడుగు, బలహీన, అన్ని వర్గాల అభివృద్ధి... సంక్షేమమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేస్తామని, దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కంబాలపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీల పంపిణీ, బయ్యారం మండల కేంద్రం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం భూమి పూజ చేసి, గొల్లగూడెం బ్రిడ్జి , బీటీ రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన, కొత్తపేట గ్రామంలో రూ. 3. కోట్ల ఐదు లక్షలతో హాస్టల్ భవన నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం ఇందిరమ్మ ప్రభుత్వం ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తు ఉందని అన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో సొంత ఇంటి నిర్మాణం కోసం ఎలాంటి పథకాలు ప్రవేశపెట్టలేదని ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన తర్వాత పేదవాడి సొంత ఇంటి కల సాకారం చేయడానికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పథకం ప్రవేశపెట్టి అర్హులైన ప్రతి ఒక్క పేదవారికి ఇండ్లు మంజూరు చేసి నిర్మించడం జరుగుతుందని అన్నారు. మొదటి విడతలో ప్రతీ నియోజకవర్గానికి 3500, ఇల్లందు నియోజకవర్గం గిరిజన ప్రాంతం అవ్వడంతో మరో వెయ్యి ఇండ్లు అధికంగా ఇచ్చినట్లు




తెలిపారు. రైతు భరోసా పథకం కింద రైతులకు పెట్టుబడి సహాయం మంజూరు చేయడం, రైతు రుణమాఫీ , రైతు బీమా, రైతు సంక్షేమం కోసం కృషి చేస్తుందని అన్నారు. మహిళా సాధికారత కోసం ఇందిరా మహిళా శక్తి క్రింద మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం పెట్రోల్ పంపులు నిర్వహణ, ఉచిత ఆర్టీసీ బస్సు ప్రవేశ పెట్టినట్లు తెలిపారు. ఆరు గ్యారెంటీల ద్వారా అన్ని వర్గాల అభివృద్ధికి ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.ప్రభుత్వం ఎడ్యుకేషన్, హెల్త్ లపై ప్రత్యేక శ్రద్ధ వహించిందని అందులో భాగంగానే కొత్తపేట లో రూ. మూడు కోట్ల 25 లక్షల వ్యయంతో వసతి గృహం నిర్మాణం కోసం శంకుస్థాపనలు చేయడం జరిగిందని అన్నారు.

## పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవం

ఖమ్మం (సూర్య బ్యూరో):



ఒత్తిడిని దూరం చేసి మానసికంగా దాన్ని, శారీరకంగా దృఢంగా మార్చే దివ్యఔషధమే యోగా అని అడిషనల్ డీసీపీ లా%డ%ఆర్డర్ ప్రసాద్ రావు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కారించుకొని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పర్యవేక్షణలో ఖమ్మం పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ..యోగా అనేది భారతదేశంలో ఉద్భవించిన పురాతన భౌతిక, మానసిక మరియు ఆధ్యాత్మిక అభ్యాసం మని అన్నారు. యోగ అంటే కేవలం శారీరక శ్రమ మాత్రమే కాదని, శ్వాస వ్యాయామాలతో కూడుకుని, మనుషులలో ఉన్నటువంటి ఒత్తిడిని, ఆందోళనను తగ్గించి, నిరాశ, నిస్పృహల నుండి బయటకు తీసుకురావడానికి ఉపయో గపడుతుందని అన్నారు. వీటిపై అవగాహన పెంచుకోవడం కోసమే ప్రతి ఒక్కరూ ప్రపంచ యోగా దినోత్సవం జరుపుకోవాలని అన్నారు. కార్య క్రమంలో అడిషనల్ డిసిపి (ఏఆర్)కుమారస్వామి, ఏసిపి (ఏఆర్) సుశీల్ కుమార్, నరసయ్య, %=ఌ% లు కామరాజు, శ్రీశైలం, నాగుల్ మీరా, సిఐలు మోహన్ బాబు, స్వామి, శ్రీహరి, తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.



## రైతుల ఖాతాల్లో 347 కోట్ల 18 లక్షల రైతు భరోసా నిధులు జమ

### -జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య

ఖమ్మం (సూర్య బ్యూరో):

రైతుల ఖాతాల్లో శుక్రవారం వరకు 347 కోట్ల 18 లక్షల రైతు భరోసా నిధులు జమ చేసామని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 3 లక్షల 53 వేల 794 మంది రైతుల ఖాతాల్లో మొత్తం 436 కోట్ల 84 లక్షల 65 వేల 365 రూపాయలు జమ చేయాల్సి ఉండగా, శుక్రవారం వరకు 3 లక్షల 20 వేల 105 మంది రైతులకు 347 కోట్ల 18 లక్షల 42 వేల 96 రూపాయలను రైతు భరోసా వానాకాలం-2025 క్రింద రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు వ్యవసాయ అధికారి పేర్కొన్నారు.

# యోగాతో మానసిక శారీరిక ఉల్లాసం

**– ఘనంగా ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలు**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

పెనుబల్లి ఆయుష్, విఎం బంజర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పెనుబల్లి సి. హెచ్.సి హాస్పిటల్ సిబ్బంది, లంకాసాగర్ పి. హెచ్. సి హాస్పిటల్ సిబ్బంది ఆధ్వర్యంలో సప్తపది ఫంక్షన్ హాల్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై కే వెంకటేష్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ యోగాన్ని అనుసరించాలని అన్నారు. యోగాతో మనసుని నియంత్రించుకోవచ్చని అన్నారు. చెడు అలవాటు చెడు ఆలోచనలు, మాదకద్రవ్యాల వినియోగాన్ని యోగా ద్వారా నియంత్రణ చేసుకోవచ్చని తెలిపారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి చేయడంతో ఆరోగ్యంగా ఉండవచ్చని తెలిపారు. ఆయుష్ డిపార్ట్మెంట్ యోగ ఇన్స్ట్రక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ యోగా అనేది ప్రతి మనిషికి నిత్యజీవితంలో ఒక భాగం కావాలని, నిత్యం యోగా సాధన చేసిన వ్యక్తి




ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపగలరని తెలిపారు. ఆయుష్ డాక్టర్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ .....ప్రతి వక్కరు ఆయుష్ యోగ హాల్ కి వచ్చి నిత్యం యోగ సాధన చేయాలని కోరారు. ఈ అంతర్జాతీయ యోగ దినోత్సవ కార్యక్రమం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పెనుబల్లి సి. హెచ్ సి హాస్పిటల్ సిబ్బంది, లంకాసాగర్ పి. హెచ్. సి సిబ్బంది నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యస్ ఐ వెంకటేష్, డాక్టర్ కిరణ్ కుమార్, చలమాల విటల్, యం ఇ ఓ,హెల్త్ సూపెవైజర్స్, అశవర్కర్స్, రిటైర్డ్ ఉద్యోగులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

# వ్యవసాయ కార్మికులకు ఆత్మీయ భరోసా ఎక్కడ..

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన తలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యుడు గాయం రైతాంగానికి ఎకరాకు 12 వేల రూపాయలు ఇచ్చారని మరి భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఎప్పుడు ఇస్తారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యుడు గాయం తిరుపతిరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శనివారం పార్ధసారధిపురం గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ కూలీలతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి భూమిలేని పేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఏడాదికి12000 వేల ఆర్థిక సహాయం అందిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి17 నెలలు అవుతున్న నేటికీ ఇచ్చిన హామీని అమలు చేసిన పాపాన పోలేదన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. భూభారతి లో అసైన్మెంట్ భూములకు పట్టాలు ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న డిజిటల్ సర్వేను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో రాజకీయ జోక్యాన్ని నివారించాలన్నారు. దళిత, గిరిజన పేదలకు ఇంటి నిర్మాణానికి ఏడు లక్షలు ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో లక్షలాదిగా ఉన్న వృద్ధులు వితంతులు వికలాంగులు ఒంటరి మహిళలు కొత్త పింఛన్లు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం తక్షణమే కొత్త పింఛన్లు మంజూరు చేయాలన్నారు. ఇలాంటి సౌకర్యాలు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యుడు చెమట విశ్వనాథ, సభ్యులు కుంజా రాములు, సరసమ్మ, ముత్తమ్మ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు







**ఖమ్మం సూర్య కల్చరల్ న్యూస్**

ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు . తనువు , మనస్సును , ఏకం చేసే సాధనమే యోగా అని అన్నారు . ప్రశాంతమైన నిద్ర కోసం , ఒత్తిడిని తగ్గించడం కోసం , అలాగే రక్తప్రసరణను మెరుగుపరిచే విపరీత కరని , నాడీ వ్యవస్థను శాంతపరిచే శవాసనం , మనసును ప్రశాంత ఉంచడానికి తప్పనిసరిగా యోగాను చేయాలని అన్నారు . ఆర్ట్ ఆఫ్ లివింగ్ సమస్త ఇప్పటివరకు బెటాలియన్ సత్తుపల్లి 300 మందికి , సర్దార్ వల్లభాయ్ పటేల్ స్టేడియంలో 600 మందికి , ఖమ్మం సబ్ జైల్ 400 మందికి , ఖమ్మం కోర్టు 100 మందికి , నిర్మల హృదయ స్కూల్ 300 మందికి , త్రివేణి స్కూల్ 250 మందికి , చిమ్మపూడి గవర్నమెంట్ స్కూల్ 150 మందికి , కోయచిలుక గవర్నమెంట్ స్కూల్ 150 మందికి , గొల్లపాడు గవర్నమెంట్ స్కూల్లో 75 మందికి అనేక రకాల యోగాసనాలు నేర్పించి వాటి వల్ల ఉపయోగాలను తెలియజేశారని పేర్కొన్నారు . సాయిబాబా ధ్యాన మందిరము వీడియోస్ కాలనీ లో జూన్




24 నుండి 29 వరకు 2025 హ్యాపీనెస్ ప్రోగ్రాం కలదు అని ప్రతిరోజు ఉదయం 5:30 నుండి 8.00 వరకు ఆర్ట్ ఆఫ్ లీవింగ్ టీచర్స్ వెంకట్ , శ్రీనివాస్ రెడ్డి , చైతన్య కిషోర్ , మమతా , బ్రహ్మం మరియు వాలంటీర్స్ వెంకట్ రెడ్డి , లక్ష్మణ్ , గోపాల్ రావు లు నిర్వహిస్తున్నారని కావున అందరూ సద్వినియోగం చేసుకోవాలి కోరారు .

# ఎస్ వి.ఎం. సెంట్రల్ పబ్లిక్ స్కూల్ లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్**





ఖమ్మం నగరం లోని శ్రీనివాస నగర్ లో గల ఎస్.వి.ఎం సెంట్రల్ పబ్లిక్ స్కూల్ లో అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా డాక్టర్ కిషోర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మాట్లాడుతూ యోగ ప్రతి మనిషి జీవితంలో నిత్యం చేయవలసిన ఆసనాల వలన ఎంతోప్రయోజనం ఉన్నదని, మనసు ఎంతో ప్రశాంతం గా వుంటుందని, దీని వలన ఆరోగ్యం మెరుగు పడుతుందని, విద్యార్థులు ప్రతి రోజు యోగ చేయాలని వారు తెలిపారు. పాఠశాల డైరెక్టర్ కొండా శ్రీధర్ రావు మాట్లాడుతూ మానసిక, శారీరక, దృష్టి సామర్థ్యమును పెంచి గొప్ప వ్యక్తిత్వాన్ని నిర్మించడానికి యోగా ను మించిన సాధన మరొకటి లేదని, మానసిక ప్రశాంతతకు యోగాభ్యాసం అవసరం అని తెలిపారు. ఈ కార్యక్రమములో డైరెక్టర్ ఉమా మాట్లాడుతూ అష్టాంగ యోగా మార్గాలను పాటించే విధానాన్ని,సూర్య నమస్కారాల ఉపయోగాన్ని వివరించారు. ఈ కార్యక్రమములో పాఠశాల ప్రిన్సిపాల్ ప్రసాద్ అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వాహన తనిఖీల్లో భారీగా గంజాయి పట్టివేత..

**–గంజాయి పై తిరుమలాయపాలెం పోలీసులు ఉక్కుపాదం**

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్**



శనివారం కొక్కిరేణి క్రాస్ రోడ్ తిరుమలాయ పాలెం నందు ఎస్సై కూచిపూడి జగదీష్ మరియు సిబ్బంది ప్రసాదు, నాగేశ్వరరావు, మల్లేష్ తో వాహనాల తనిఖీ చేపట్టగా, మోటార్ సైకిల్ పై వస్తున్న ఒక వ్యక్తిని అనుమానస్పదంగా కనిపించడంతో ఆపి చెక్ చేయగా అతని వద్ద ఎండు గంజాయి సుమారు ఒక కేజీ 40 గ్రాములు దొరికినది. అతనిని విచారించగా అతని పేరు లూనావత్ ప్రవీణ్ కుమార్ ఏ తాజ్ ఏ చింటూ అని చెప్పగా అతని వద్ద ఉన్న ఎండు గంజాయిని స్వాధీనపరచుకోనైనది, అతను ఈ గంజాయిని ఒరిస్సా రాష్ట్రం నుండి మోటార్ సైకిల్ పై మరిపెడకు తీసుకొని వస్తున్నాడు. అతని వద్ద నుండి ఒక కేజీ 40 గ్రాముల ఎండు గంజాయి మరియు హీరో డీలక్స్ బైక్, అతని వద్ద ఉన్న మొబైల్ ని స్వాధీన పరుచుకొని వాటిని సీజ్ చేసి అతనిని అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టు నందు హాజరు పరచడమైనది.

# ప్రతిభావంతుడైన జర్నలిస్టుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

**వైరా టౌన్(సూర్య న్యూస్):–**



న్యాయం సమగ్రత పట్ల అచంచలమైన నిబద్ధత కలిగిన వైరా నియోజకవర్గ ప్రజాపక్షం రిపోర్టర్ పులి కృష్ణార్జున్ రావు పుట్టినరోజు వేడుకలను శనివారం స్థానిక మున్సిపాలిటీ పరిధిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు కేక్ కట్ చేసి శాలువ కప్పి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ కృష్ణార్జున ఒక ప్రతిభావంతుడైన జర్నలిస్ట్ అని కొనియాడారు. ప్రతి జర్నలిస్టు కలం ఎల్లప్పుడూ పదునుగా ఉండాలని, జర్నలిస్టుల మాటలు ప్రభావాన్ని చూపి సత్యాన్ని వెలుగునిస్తూ ఉండాలని, సమాచారం అందించడంలో అవగాహన కల్పించడంలో జర్నలిస్టుల అంకితభావం చాలా గొప్పదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు ,వీరంశెట్టి సీతారాములు,రేచర్ల నాగేశ్వరావు,రేచర్ల వెంకటేష్, విశ్వనాథం ,సతీష్,అన్వర్ రేచర్ల రామారావు తదితరులు పాల్గొన్నారు.

## మాంట్ ఫోర్ట్ హై స్కూల్ గుట్టల బజార్ లోని అంతర్జాతీయ యోగా దినోత్సవం..

ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్

మాంట్ ఫోర్ట్ హై స్కూల్ గుట్టల బజార్ లోని అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు . 5000 సంవత్సరాల నుండిభారతదేశంలో ఉన్నజ్ఞానము యొక్క అంతర్భాగము . చాలా మంది యోగా అంటే శారీరక వ్యాయామము , కేవలంకొన్ని శారీరిక కదలికలు (ఆసనాలు) ఇంకా శ్వాస ప్రక్రియ అని మాత్రమే అనుకుంటారు . కానీ నిజానికి మానవుని యొక్క అనంతమైన మేధాశక్తి , ఆత్మ శక్తిల కలయిక . యోగాతో ప్రశాంతత , విశ్రాంతి లభించడమే కాక మానసిక ఆరోగ్యమూ మెరుగవుతుంది . స్థిరమైన యోగాసనాల వల్ల శరీర అవయవాలకు , మనసుకు మధ్య సమన్వయం మెరుగై... ఏకాగ్రగత పెరుగుతుంది . విద్యార్థులు రోజూ యోగా చేస్తే జ్ఞాపకశక్తి మెరుగై ... మెదడు చురుగ్గా పని చేస్తుంది . యోగాసనాల వల్ల రక్త ప్రసరణ మెరుగవుతుంది , శరీరం నుంచి వ్యర్థాలు వేగంగా బయటకు వెళ్లిపోతాయి , శారీరకపరమైన సాధనలతో కండరాలు దృఢంగా తయారవుతాయి , ప్రవర్తనలో మార్పు వస్తుంది , అతిగా తినాలని కానీ , చెడు




వ్యసనాల వైపు వెళ్లకుండా కాపాడుతుంది , సాధకునికి స్వీయ క్రమ శిక్షణ అలవడుతుందని అన్నారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ జాన్ పాల్ , వైస్ ప్రిన్సిపాల్ బ్రదర్ జోస్ ఉపాధ్యాయిని , ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## మానవత్వం చాటుకున్న ఆటో డ్రైవర్

కల్లూరు సూర్య న్యూస్ జూన్ 21 :




పట్టణంలో గల స్థానిక పుల్లయ్య బంజర రోడ్డు లో నివాసముంటున్న ఆటో డ్రైవర్ షేక్ ముజీమ్ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే నిరుపేద విద్యార్థినీ విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేయమని స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి వరకా రామారావు కు శనివారం అట్టి నోటి పుస్తకాలను అందజేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు అనంతరం స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి వరకా రామారావు ఆటో డ్రైవర్ ముజీమ్ ను అభినందించారు ప్రతి ఒక్కరు తమవంతు సహాయాన్ని పెన్,పెన్సిల్ పలక,నోట్ పుస్తకం రూపంలో ఇస్తే మేము విద్యార్థులకు అందజేస్తామని ఆయన తెలిపారు.

## వెంకటేశ్వరునికి ప్రత్యేక పూజలు

ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-





తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధి గాంచిన స్వయంభు జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుండి కుటుంబ సమేతంగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. తెల్లవారుజాము నుండి భక్తులకు ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు ఉచిత అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## స్వామినాథన్ కమిషన్ అమలు చేస్తేనే గిట్టుబాటు ధర లభిస్తుంది..

### – నక్సలైట్ల పేరుతో మేధవులను సంపటం దేశ భౌష్యత్ కు ప్రమాదం..బాగం

కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)

కేంద్ర ప్రభుత్వం నక్సలైట్ల పేరుతో దేశంలో ఉన్న వామపక్ష మేధావులను చంపటం,జైల్లో పెట్టడం దేశ భవిష్యత్తుకు ప్రమాదకరమని సిపిఐ పార్టీ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు అన్నారు.మండల పరిధిలోని పెద్దమునగాల గ్రామ%శీ%లో సిపిఐ పార్టీ గ్రామ శాఖ సభను పిట్టల రాంబాబు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు.మాజీ సర్పంచ్ అమరజీవి కామ్రేడ్ అచ్చన లాలయ్య ఇంటి ప్రాంగణంలో నిర్వహించిన ఈ మహాసభలో ముఖ్య అతిథిగా బాగం హేమంత రావు,వైరా నియోజకవర్గ ఇన్చార్జి యర్రా బాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ వికలాంగుడైన సాయిబాబాను దేశద్రోహం సాకుతో అనేక సంవత్సరాలు విచారణ లేకుండా జైల్లో పెట్టడం వలన మానసికంగా ఇబ్బంది పడి మరణించాడని అంతేకాకుండా వరవరరావు,దభోల్కర్ లాంటి అనేక మంది వామపక్ష మేధావులను దేశభక్తులను ప్రశ్నించే గొంతులను ఎటువంటి విచారణ లేకుండా అక్రమ అరెస్టులు చేసి జైళ్లలో పెట్టి హింసకు గురి చేస్తున్నారని ఇది అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.భారతదేశంలో 75శాతం మంది వ్యవసాయ మీద ఆధారపడి జీవిస్తున్నారని కానీ ఆరుగాలం వ్యవసాయం చేస్తున్న రైతులు పంటలకు గిట్టుబాటు ధర లేక అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.రైతులు పండించిన పంటలకు శాస్త్రీయంగా నిజమైన గిట్టుబాటు ధర లభించాలంటే స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయటమే ఏకైక మార్గమని తద్వారా రైతులు బాగుపడతారని




సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు రైతు రుణమాఫీ రైతు భరోసా ఇందిరమ్మ ఇల్లు తులం బంగారం వితంతు వికలాంగులకు వృద్ధాప్య పెన్షన్లు పెంచుట వంటి హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం గ్రామసభలో పెద్దమునగాల గ్రామ శాఖ సిపిఐ కార్యదర్శిగా తలారి కృష్ణ సహాయ కార్యదర్శులుగా బన్నె నరసింహారావు సుంకర రాధాకృష్ణ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మహాసభలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు వెంకటేశ్వరరావు గోపవరం సొసైటీ డైరెక్టర్ పావ గంటి సుదర్శన్ సిపిఐ మండల నాయకులు అచన శ్రీనివాసరావు సీనియర్ నాయకులు దాసరి పెద్ద వెంకయ్య గంజి నరసయ్య తుప్పతీ కోటయ్య ఏపూరి భాస్కరరావు సోలా కోటయ్య కొంగర వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.. అనంతరం వివిధ పార్టీల నుండి సిపిఐ పార్టీ లో చేరిన వారికి బాగం హేమంత్ రావు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించడం జరిగినది.

## జల యోగాతో ఎన్నో ప్రయోజనాలు

### – అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా మధిర సిమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జల యోగ కార్యక్రమం

మధిర సూర్య మేజర్ న్యూస్



అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా మధిర పట్టణంలో వైరా నది నందు మధిర సిమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నాగిరెడ్డి ఆధ్వర్యంలో అసోసియేషన్ సభ్యులు జల యోగా నిర్వహించారు. జలయోగా లో అధిక సంఖ్యలో యోగ సాధకులు పాల్గొన్నారుజలయోగా కార్యక్రమంలో భాగంగా నీటిలో తేలియాడుతూ వేసిన ఆసనాలు డ్రోన్ కెమెరా ద్వారా బంధించారు. ఈ సందర్భంగా యోగ సాధకులు మాట్లాడుతూజల యోగ చేస్తే అనారోగ్య సమస్యలు అధిగమించే అవకాశం ఉంటుందని అన్నారు. జలయోగా అనేది నీటిలో తేలియాడుతూ చేస్తారు. ఇది శారీరక వ్యాయామం, మెడిటేషన్, శ్వాస నియంత్రణకు తోడ్పడుతుంది. అయితే, ఈ జల యోగాలో శ్వాస నియమాలు పాటిస్తూ నీటిలో తేలియాడుతూ ఉండడం వల్ల కీళ్లు, కండరాల పై ఒత్తిడిని తగ్గిస్తుందని అన్నారు. ఈ జల యోగాలో తూములూరి రాజా వెలివేల శ్రీధర్ శీలం నరసింహారావు కొలగాని ప్రసాద్, గండూరి రాంబాబుతల్లపురెడ్డి సరస్వతి అరుణ (విజయ్ సాధు)లింగంపల్లి అప్పారావు రంగిశెట్టి శ్రీనివాసరావు మాచర్ల శ్రీనివాసరావు కస్తాల సతీష్ సామినేని సాంబ ఎర్రమల సాంబశివారెడ్డి శ్రీశైలం కేవిఎస్ఆర్ భాస్కర్ రెడ్డి వందనపు శ్రీనివాసరావు నంబూరి మురళి స్వామి గోపి గంగరాజు శ్రీను అరవింద్ పళ్ళ పోతుల ప్రసాద్ కటకం రాంబాబు జంగా శ్రీనివాస్ రెడ్డి కళ్యాణపు పున్నయ్య ఊటుకూరు భాస్కరరావు బజాజ్ సాంబిరెడ్డి తిరుపతి రెడ్డి ఇన్ స్టైల్ రాము శీలం శ్రీనివాసరెడ్డి కంచి పో గు ఆద ఆలా ప్రసాద్ సముద్రాల ఉపేందర్ శుకూర్ తదితరులు పాల్గొన్నారు.



## యోగా ద్వారా మానసిక ప్రశాంతత- మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు

ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-

యోగ ద్వారా మానసిక ప్రశాంతత శారీరక దృఢత్వం ఉంటుందని మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం మామునూరులోని ఆయుష్ విభాగంలో యోగ డే లో పాల్గొన్నారు. మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జడ్పీహెచ్ఎస్ మామునూరు, యోగ టీచర్ వెంకమ్మ, ఫిజికల్ డైరెక్టర్ యం .జమలయ్య.. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్యాంబాబు పాల్గొన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాజుపాలెం, మండల ప్రాథమిక పాఠశాల ఇనగాలి ప్రధానోపాధ్యాయులు ఎస్ .సంగిరెడ్డి, భీమవరం వ్యాయామ ఉపాధ్యాయులు నరాల సాంబశివరెడ్డి, మీనవోలు వ్యాయామ ఉపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాజుపాలె%శీ% వ్యాయామ ఉపాధ్యాయులు తల్లపురెడ్డి గోపిరెడ్డి ,ఎర్రుపాలెం వ్యాయామ ఉపాధ్యాయులు మారబత్తుల.నాగేశ్వరరావు, బనిగండ్లపాడు ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రంగారెడ్డి ,రేమిడిచర్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు.. జమలాపురం.. ప్రాథమిక పాఠశాల హరిజనవాడ.. మామునూరు ప్రధానోపాధ్యాయులు అను మోలు, కోటేశ్వరరావు, చోప్పకట్లపాలెం ప్రధానోపాధ్యాయులు ఎన్ వెంకటేశ్వర్లు.అన్ని ప్రాథమిక పాఠశాల



విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొని యోగా డే ఘనంగా నిర్వహించారు... ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగ డే

## – ఖమ్మం జిల్లా జెఎస్ఎస్ డైరెక్టర్ వై. రాధాకృష్ణ

**ఖమ్మం టౌన్ సూర్యా మేజర్ న్యూస్**

ఖమ్మం జూన్ 21 ఖమ్మం పట్టణంలోని ముస్తఫానగర్, శ్రీనివాస నగర్ నందు జేఎస్ ఎస్ సెంటర్స్ లో అంతర్జాతీయ యోగ డే ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సెంటర్స్ లో జెఎస్ ఎస్ లబ్ధిదారులతో యోగ చేపించి లబ్ధిదారులకు యోగ డే శుభాకాంక్షలు జెఎస్ ఎస్ డైరెక్టర్ వై రాధాకృష్ణ తెలిపారు. మరియు డైరెక్టర్ మాట్లాడుతూ మన భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు,పీఎం విశ్వకర్మ మరియు స్కిల్ డెవలప్మెంట్ ఆదేశాలనుసారంగా ఇంటర్నేషనల్ యోగ డే నిర్వహించడం జరిగినది.యోగ ను మన అనుదిన జీవితంలో ఒక భాగంగా ఎంచుకునిప్రతిఒక్కరు విధిగా యోగ చేయాలన్నారు. యోగ చేయడం వలన మనకు శారీరకంగా, మానసికంగా ఉల్లాసం కలుగుతుంది. మంచి ఆరోగ్యం లభిస్తుంది. చిన్నవారేమి పెద్దవారేమి అందరు రోజులో 30నిముషాలు యోగ చేయాలన్నారు. శరీరం



దృఢంగాను, ఆరోగ్యం గాను ఉంటుందన్నారు.ఈ కార్యక్రమానికి జెఎ¯ఎస్ డైరెక్టర్ వై.రాధాకృష్ణ, స్టాఫ్,రిసోర్స్ పర్సన్స్ జాస్మిన్,శాంతి, పింకీ, అరీఫా,చాందిని లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఘనంగా యోగ దినోత్సవం

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**



అంతర్జాతీయ యోగ దినోత్సవ కార్యక్రమానికి శనివారం బిజెపి మండల పార్టీ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడి పిలుపు మేరకు మండల పార్టీ అధ్య క్షులు కవిడ మురళీ ఆద్వర్యంలో యోగ ఇన్స్టక్టర్ అజ్మీరా నాగేశ్వరావు యోగ కార్యక్రమాన్ని హాస్పటల్ యందు నిర్వహించారు.రక రకాల యోగ ఆసనాలను పాల్గొన్నవారితో వేయించారు. ప్రానయము, ధ్యానం,సాధన చేసారు.ఈ కార్యక్రమంలో దాసర్ శారద,బిజేపి పార్టీ జిల్లా కార్యదర్శి బందారు.నరేష్,మండల కార్యదర్శి తుప్పత్తి నరేష్,మాజీ అధ్యక్షులు మల్లిఖార్జున్,నోముల జనార్ధన్,బాలకృష్ణ,రాము,రాజేష్ ,పాల్గొన్నారు.

# ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు

## – శారీరక, మానసిక సమస్యలకు యోగ పరిష్కారం...

## – బెటాలియన్ దళాధిపతి పెదబాబు

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

ప్రస్తుత పరిస్థితుల్లో ఒత్తిడి, ఆందోళనల మధ్య మనిషి మానసిక ,శారీరక ప్రశాంతత కోల్పోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో యోగా ఒక శక్తివంతమైన ఆయుధంగా పనిచేస్తుందని గంగారం పోలీస్ బెటాలియన్ దళాధిపతి పెదబాబు అన్నారు.అంతర్జాతీయ యోగా దినోత్సవం (జూన్ 21) పురస్కరించుకొని శనివారం బెటాలియన్ ఆవరణలో ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. యోగ ఆసనాలు , సూర్య నమస్కారాలు పట్ల పోలీస్ అధికారులు, సిబ్బంది, విశ్వశాంతి విద్యార్థులకు అవగాహన కల్పించారు. బెటాలియన్ దళాధిపతి పెదబాబు ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ.... శరీరము, మనసు, ఆత్మ మూడింటిని సమతుల్యంగా ఉంచే జీవన విధానం యోగ అని ఆయన వివరించారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ లో యోగా, ధ్యాన శిక్షకులుగా పనిచేస్తున్న పనిచేస్తున్న వెంకట్, వెంకటరెడ్డి మాట్లాడుతూ ధ్యాన సాధన సక్రమంగా చేస్తే ఏకాగ్రత పెరుగుతుంది. చదువులో మెరుగైన ఫలితాలు వస్తాయి. డిప్రెషన్, ఆందోళన వంటి సమస్యలు తగ్గుతాయని వివరించారు. యోగ అంటే కష్టమైన ఆసనాలు కాదు.



దానికి వయసుతో సంబంధం లేదు . మనసు ప్రశాంతంగా ఉంటుందని వివరించారు.అనంతరం యోగ శిక్షకులను కమాండ్ పెదబాబు, అదనపు కమాండెంట్, సహాయ కమాండెంట్ రంగారెడ్డి ఇతర అధికారులు కలిసి సత్కరించారు. కార్యక్రమంలో బెటాలియన్ పోలీస్ అధికారులు, విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పాత్రికేయుని పరామర్శించిన డాక్టర్ మట్టా దయానంద్, ఏఎంసి మహిళా చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి

**కల్లూరు సూర్య న్యూస్ జూన్ 21 :**





పట్టణంలో గల అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన సీనియర్ పాత్రికేయ మిత్రులు ఉబ్బన బాబురావు (డీ జే చంటి) ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలు కి తీవ్ర గాయమైన విషయము తెలిసిందే అందులో భాగంగా విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ కల్లూరుఏ యం సీ మహిళా చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి లు శనివారం బాబురావు నివాస గృహానికి వెళ్లి ఆయనను పరామర్శించి ప్రమాదం జరిగిన తీరును క్షుణ్ణంగా అడిగి తెలుసుకొని ఆరోగ్యం పట్ల తగు సలహాలు సూచనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి మాజీ సర్పంచ్ లక్కినేని కృష్ణ సంతాన వేణుగోపాల్ స్వామి ఆలయ చైర్మన్ దారా రంగా మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహారావు మండల బీసీ సెల్ అధ్యక్షులు లింగబోయిన పుల్లారావు తక్కెళ్ళ పాటీ దుర్గప్రసాద్ కృష్ణారెడ్డి పోట్రు అర్జున్ రావు బత్తుల రాము బైర్ల కాంతారావు మాజీ ఎంపీటీసీ దామాల రాజు మాదాల మంగపతి జంగం నరసింహారావు కె.వి పరిమి భరత్ తురావలి పొన్నూరు వెంకటేశ్వరరావు మేము దినాకర్ మిషన్ భగీరథ మేకల రవి మాధవి ఆసుపత్రి కరస్పాండెంట్ దాసరి విజయ్ కుమార్ ఇంకా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శర వేగంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలి

## –నాయకులు భూక్య సీతా నాయక్

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

శరవేగంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని నాయకులు భూక్య సీతా సూచించారు. మండలం లోని మంగాపురం తండా లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాతనే పేదోడి సొంతింటి కల నెరవేరుతుందని అన్నారు. మంత్రి శ్రీనివాసరెడ్డి చొరవ తో అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి ఇళ్ల ను మంజూరు చేస్తారని తెలిపారు. పదేళ్లలో ఒక్క ఇల్లు కూడ ఇవ్వలేని బీఆర్ఎస్ నాయకులకు మాట్లాడే అర్హత లేదని అన్నారు. రాష్ట్రం ను అప్పుల పాలు చేసి వెళ్లితే...ఏడాదిలోనే ప్రగతి చేసి చూపించామని



పేర్కొన్నారు.రైతుబంధు సకాలంలో వేసి రైతు కళ్ళలో ఆనందం చూస్తున్నామని అన్నారు.ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేసి తీరుతామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమం నిరంతరం జరిగే ప్రక్రియ అన్నారు.అర్హత ఉన్న ప్రతీ పేదోడికి ఇంటి ని మంజూరు చేస్తారని అన్నారు.మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిత్యం నియోజకవర్గంలో పర్యటిస్తూ అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నారని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి,రాధాకృష్ణ,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు.సీతయ్య నాయక్,రాధాకృష్ణమూర్తి, దిరావత్ బాలాజీ,చిన్న నాయక్,తేజావత్ కోటేశ్వరావు, రాజేంద్రప్రసాద్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అబ్బాస్ మృతికి నివాళులు అర్పించిన పువ్వాడ

**సూర్య ప్రతినిధి ఖమ్మం**



ఖమ్మం బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు అబ్బాస్ అనారోగ్యంతో మృతి చెందాడు.వారి మృతికి శనివారం నివాళులు అర్పించి జనాజా కార్యక్రమంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొన్నారు.అబ్బాస్ మృతి కుటుంబానికి తీరని లోటని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.అబ్బాస్ తో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్ధించారు.షాదీ కార్యక్రమానికి హాజరుఖమ్మం 14వ డివిజన్ కొత్తగూడెం బీఆర్ఎస్ నాయకుడు సుల్తాన్ కుమారుడు మాబు–జరీన వివాహానికి హాజరై షాదీ ముబారక్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం,కార్పొరేటర్ వలరాజు,చిలకల వెంకటనర్సయ్య, సింహాద్రి, కోటయ్య పాల్గొన్నారు.

# యోగా చేయడం వల్ల మానసిక ఒత్తిడిని జయించవచ్చు

**-అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో యోగా**

**-యోగాలో పాల్గొన్న మార్నింగ్ వాకార్స్,ఆరోగ్య జీవన యాత్ర సభ్యులు,- యోగా మాస్టర్ వేల్పుల బోస్**





**జూలూరుపాడు, సూర్య,మేజర్ న్యూస్) -**

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో యోగ డే ను నిర్వహించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో యోగ డే సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తప్పేట లక్ష్మీ నరసయ్య, యునాని వైద్యులు రాజేందర్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులు, మార్నింగ్ వాకర్స్, ఆరోగ్య జీవనయాత్ర సభ్యులు యోగా లో పాల్గొన్నారు. యోగా మాస్టర్ వేల్పుల బోస్ కార్యక్రమంలో పాల్గొన్న వారికితో యోగ ఆసనాలను, మెలకువలు నేర్పించారు. ప్రతిరోజు యోగా చేయడం వల్ల శారీంక పట్టుత్వం కలుగుతుందని, మానసిక ఒత్తిడిని తట్టుకుని ప్రశాంతంగా ఉండే విధంగా యోగా దోహదపడుతుందన్నారు. యోగ చేయడంతో మానసిక, శారీరక రుగ్మతలు తొలగిపోయి ఆరోగ్యవంతులుగా ఉండడానికి యోగ ఉపయోగపడుతుందన్నారు. యోగా ప్రాచీన కాలం నుండి నేటి వరకు ఆదరణ పొందుతూ ప్రపంచవ్యాప్తంగా కోట్ల మంది యోగా చెయ్యడాన్ని ఆచరిస్తున్నారని పేర్కొన్నారు. ప్రతిరోజు యోగా చేయడంతో మానసిక ప్రశాంతత పొందవచ్చు అని వేల్పుల బోస్ తెలిపారు. మండల పరిధిలోని పాపకొల్లు జిల్లా పరిషత్ పాఠశాలలో, పలు ప్రభుత్వ పాఠశాలల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులకు యోగా చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను తెలిపారు.

# పరిసరాల పరిశుభ్రత కుటుంబ ఆరోగ్యానికి మూలం..

**-వైద్యాధికారి ప్రియంక..**

**-రాజాపురం గ్రామంలో వైద్య శిబిరం...**






**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**

ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ప్రియంక సూచించారు. మండల పరిధిలోని రాజాపురం గ్రామంలో శనివారం ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి పాల్గొని రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. గ్రామంలో వైద్య సిబ్బందితో కలిసి ఆమె ఇంటింటికి తిరుగుతూ పరిసరాల పరిశుభ్రత, వైద్యశాలలో అందుతున్న సేవలు సదుపాయాలు గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని రకాల జ్వర కేసులకు అవసరమైన రక్త పరీక్షలు ఎర్రగుంట పిహెచ్సిలో అందుబాటులో ఉన్నాయని ప్రైవేట్ క్లినిక్ కు వెళ్లి ఆరోగ్యాన్ని ఆర్థికంగా నష్టపోవద్దన్నారు. పిహెచ్సి లో గర్భిణీ స్త్రీలకు ఉచిత పరీక్షల చేసి సాధారణ కాన్పులు చేస్తారన్నారు, ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళ, గురువారం అమ్మకోసం కార్యక్రమాలు నిర్వహించి, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవచ్చు అన్నారు. మధుమేహం, రక్తపోటు ఔషధాలు (మందులు) వాడేవారు ప్రతినెలా క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకొని ఔషధాలు వాడాలని సూచించారు. గ్రామాల్లో ఉన్న ఉప ఆరోగ్య కేంద్రాల్లో ప్రతి బుధవారం శనివారం పిల్లలు, గర్భిణీ స్త్రీలకు వ్యాధి నిరోధక టీకాలు వేస్తున్నారని, అర్హులైన వారు వ్యాక్సిన్ వేయించుకోవాలన్నారు. ఈనెల 23 నుండి 30వ తేదీ వరకు ప్రత్యేక వ్యాధి దినోత్సవ టీకాల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఐదేళ్ల లోపు పిల్లలు విరోచనాల బారిన పడకుండా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఓఆర్ఎస్ కార్నర్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ వైద్యసేవల్లోని ఆరోగ్య సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ప్రకాష్ రావు, పుష్పరాజ్యం, కోటేశ్వరావు, ఆశా కార్యకర్తలు ఉమా, వెంకట నరసమ్మ, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

# కామేపల్లిలో ఘనంగా యోగా దినోత్సవం

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**





అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల వైద్యాధికారి శిరీష ఆధ్వర్యంలో ఏఎన్ఎంలు ఆశాలు ఆస్పత్రి సిబ్బంది మానసిక శారీరక ఆరోగ్యం కొరకు ప్రతి ఒక్కరు యోగ తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలన్న ఉద్దేశంతో కామేపల్లి ఆరోగ్య కేంద్రం నందు యోగ సెషన్ నిర్వహించడం జరిగినది. కామేపల్లి రైతు వేదికలో యోగ నిర్వహించడం జరిగింది ఈ యోగ డే సందర్భంగా కామేపల్లి తాసిల్దార్ సిహెచ్ సుధాకర్ ఎంపీడీఓ జి రవీందర్ ఏవో బి తారా దేవి ఆర్ఐ సక్రు కామేపల్లి సెక్రటరీ గారు తదితర సిబ్బంది పాల్గొన్నారు వీరితో పాటు రాష్ట్ర నాయకులు భూక్యా శ్రీను నాయక్ గారు మండల ప్రధాన కార్యదర్శి క్రిష్ణ నాయక్ గారు పాల్గొని శ్రీను నాయక్ ఆధ్వర్యంలో ఆసనాల తో పాటు యోగ ను అనుకరించడం జరిగింది అనంతరం మాటాడుతూ యోగ చేయడం వల్ల శరీరానికి ఎంతో ఉపయోగం ఉంటుందనీ ఆహ్లాదకరంగా ఉల్లాసంగా ఉత్సాహంగా ఉంటుందని మన శరీరం లో ఉన్న చెడు కొలెస్ట్రాల్ ను చెమట రూపంలో తగ్గిస్తుంది ప్రతి రోజూ యోగ చేయడం వల్ల శరీరానికి ఎన్నో ఉపయోగాలు ఉన్నాయి అని అన్నారు ఈ కార్యక్రమం జర్పుల రామారావు కొనకంచి శంకర్ గారు కిలారు వెంకట నరసయ్య గారు అజ్మీరా శంకర్ గారు రైతులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం...

**-మండల విద్యా వనరుల శాఖ అధికారి ఆనంద్ కుమార్.**



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**

ప్రతిరోజు యోగా సాధన చేస్తే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని మండల విద్యా వనరుల శాఖ అధికారి ఉండేటి ఆనంద్ కుమార్ అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో యోగాపై శిక్షణ కార్యక్రమాన్ని విద్యార్థులకు నిర్వహించారు. ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన యోగా శిక్షణ కార్యక్రమంలో మండల విద్యా వనరుల శాఖ అధికారి పాల్గొని మాట్లాడుతూ ఆధునిక జీవన శైలిలతో ప్రస్తుతం ప్రజలు అనేక మానసిక శారీర రుగ్మతులను గురవుతున్నారని, వాటిని దూరం చేయటానికి యోగ, ధ్యానం సాధన చేయాలన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులకు యోగ పై అవగాహన కల్పించాలన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు వివిధ యోగాసనాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా బాలాజీ కల్యాణం..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**

మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన వైష్ణవాలయం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం స్వామివారి కళ్యాణం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం నుంచి స్వామి వారికి సుప్రభాత సేవ, అభిషేకం, పుష్పర్చిన, అష్టోత్తరం, గోత్రనామార్చిన కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ పర్యవేక్షణలో ఆలయ ప్రధాన అర్చకులు ప్రతాపురం ప్రసాదాచార్యులు శ్రీదేవి భూదేవితో వేంకటేశ్వర స్వామి కల్యాణాన్ని సంప్రదాయ రీతిలో మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలతో జరిపించారు. స్వామివారి కల్యాణం తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల భక్తులు విచ్చేసి, కలియుగ దైవాన్ని దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది మాట్లాడుతూ ఆలయంలో ప్రతి శనివారం స్వామివారి కళ్యాణం, అన్న ప్రసాద వితరణ కార్యక్రమం, ప్రతినెల స్వామి వారి జన్మ నక్షత్రం శ్రవణా నక్షత్రం సందర్భంగా సుదర్శన హోమం ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమాల్లో పాల్గొనే భక్తులు ముందుగా వారు ఆలయ సిబ్బంది 8008184555, 8106459478,ని సంప్రదించి వివరాలను నమోదు చేసుకోవాలని తెలియజేశారు.

## పుట్టినరోజు సందర్భంగా ఆదరణ సేవ ఫౌండేషన్ అన్నదానం





**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లోగాల ఆదరణ సేవ ఫౌండేషన్ లో మధిర ప్రముఖ పారిశ్రామిక వేత్త కోన జనార్దన్ రావు సతీమణి పార్వతీ దేవి పుట్టినరోజు సందర్భంగా శనివారం వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి పండ్లు స్వీట్లు పంచి అన్నదాన చేశారు.ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి భోజనం అందజేసిన కోన జనార్దన్ రావు కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు మరియు పార్వతి దేవి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఎల్లప్పుడూ ఆనందంగా ఉండాలని భగవంతుని కోరుకున్నారు ఎవరైనా అన్నదానం కార్యక్రమం నిర్వహించాలాను కొనేవారు మధిర రెస్యూ టీం ఆదరణ ఫౌండేషన్ 9963115303 సంప్రదించగలరు.

# ఘనంగా సిపిఐ జూలూరుపాడు మండల 13వ మహాసభ





### మోడీ,అమిత్ షా దేశాన్ని దోచుకుంటున్నారు
### భాగం హేమంతరావు
### దేశం అణిచివేతకు గురి అవుతుంది
### సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా
### పేదవర్గాలకు సిపిఐ పార్టీ ఎర్ర జెండానే భరోసా
### స్థానిక సంస్థల ఎన్నికల్లో కమ్యూనిస్టు సత్తా చాటుతామని వ్యాఖ్య

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)** మండల సిపిఐ పార్టీ 13వ మహాసభ ను శనివారం స్థానిక యల్లంకి గార్డెన్ లొ ఘనంగా నిర్వహించారు.మండల మహాసభకు పొన్నెకంటి వెంకటేశ్వర్లు,యాస రోశయ్య,గుండె పిన్ని మధు అధ్యక్షత వహించారు.సిపిఐ పార్టీ శ్రేణులు మహాసభ ప్రారంభ కార్యక్రమానికి ముందుగా ప్రధాన రహదారిపై భాయ్ భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తూ మహాసభ స్థలానికి చేరుకున్నారు.సభ ప్రారంభ సూచికంగా సిపిఐ పతాకాన్ని తూము కోటయ్య ఆవిష్కరించారు. మండల మహాసభకు సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు మహాసభను ఉద్దేశించి భాగం హేమంతరావు మాట్లాడుతూ ప్రశ్నించే కమ్యూనిస్టుల పై ప్రధాని నరేంద్ర మోదీ,కేంద్ర హొంమంత్రి అమిత్ షా కక్ష గట్టి బూటకపు ఎన్ కౌంటర్ లు చేస్తున్నారని ఆరోపించారు.ప్రశ్నించే వారిని అణగదొక్కి దేశ సంపదను దోచుకుంటున్నారని విమర్శించారు.మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు,ఇతర మావోయిస్టు నేతల ఎన్ కౌంటర్‌లే అందుకు నిదర్శనమని పేర్కొన్నారు. బూటకపు ఎన్ కౌంటర్‌లపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.కేంద్ర ప్రభుత్వం ముందుకు రాకపోతే సుప్రీంకోర్టు ఈ కేసును సుమోటోగా స్వీకరించి న్యాయ విచారణకు ఆదేశించాలని కోరారు. బుటకపు ఎన్ కౌంటర్ ల ఘటనలపై ప్రధాని మోడీ,కేంద్ర హొమ్ మంత్రి అమిత్ షా శత్రుదేశంపై విజయం సాధించిన రీతిలో స్పందించడం అత్యంత విచారకరమని పేర్కొన్నారు.దేశ ప్రజల హక్కులు, వనరుల దోపిడీకి వ్యతిరేకంగా పోరాటాలు చేస్తున్న వారిని ఏకపక్షంగా ఎన్ కౌంటర్ చేయడం సమంజసం కాదన్నారు.ఇది దేశ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యగా చూడాలన్నారు.2026 మార్చి 31 వరకు నక్సలైట్లను అంతముందిస్తామని లక్ష్యంగా పెట్టుకునిమరి ఎన్ కౌంటర్లు చేయడం తగదన్నారు.తాము శాంతి చర్చలకు సిద్ధమని మావో యిస్టులు ప్రకటిస్తున్నప్పటికీ పట్టించుకోకపోవడం, ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే ఎన్ కౌంటర్లకు పాల్పడుతున్న విషయం స్పష్టమవుతుందన్నారు. ఇది ప్రజాస్వామిక హక్కులకు విఘాతం కలిగించే అంశమని,వీటన్నింటినీ పరిగణలోకి తీసుకొని సుప్రీం కోర్టు న్యాయ విచారణ చేపట్టాలని హెమంతరావు కోరారు.పేద ప్రజలకు భరోసా గా ఎర్ర జెండానే నిలిచిందన్నారు.సిపిఐ పార్టీ కార్మిక, కర్షకుల పార్టీ అని,సుదీర్ఘ పోరాటాలు,త్యాగాలతో నిర్మితమైన ఎర్ర జెండా పార్టీకి ఎదురులేదని,మరో వందేళ్లైనా చెక్కు చెదరకుండా అజేయంగా నిలుస్తుందని పేర్కొన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని,ప్రతి పంచాయ తీలో సిపిఐ ప్రాతినిధ్యం ఉండే విధంగా ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధంగా చేసుకోవాలని హేమంత రావు పిలుపునిచ్చారు. అనంతరం సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కె షాబీర్ పాషా మాట్లాడుతూ దేశంలొ నియంతృత్వ పాలనతొ దోపిడీ, అణచివేతకు గురవుతుం దని పేర్కొన్నారు. దుర్భరజీవితం గడుపుతున్న పల్లె ప్రజల జీవన ప్రమాణాల మార్పుకు నాంది పలికి ఆధునికతవైపు నడిపించింది సిపిఐ ఎర్ర జెండా అన్నారు. అసమానతలు లేని సమాజ నిర్మాణమే కమ్యూనిస్టుల అంతిమ లక్ష్యమని, అన్యాయం, దోపిడీ, అణచి వేతలున్నంత కాలం ఎర్రజెండా ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పై కమ్యూనిస్టు పార్టీ ప్రజల పక్షాన ఉంటుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని సాబీర్ పాషా డిమాండ్ చేసారు.ఈ మహాసభలో సిపిఐ వైరా నియోజకవర్గ కన్వీనర్ ఎర్ర బాబు,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్,సీపీఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు, చంద్రుగొండ మండల కార్యదర్శి బోర్ర కేశవులు, సిపిఐ కొత్తగూడెం నియోజకవర్గం నాయకులు నేరెళ్ల రమేష్, సిపిఐ నాయకులు ఎస్కె నాగుల్ మీరా, ఎల్లంకి మధు, ఎస్కె చాంద్ పాషా, సిరిపురపు వెంకటేశ్వర్లు, బెజవాడ సీతయ్య, ముత్తయ్య, ఉదారి నాగయ్య, పొన్నగంటి వెంకటేశ్వర్లు, కొండ వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## కెటిపిఎస్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవం




**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కోయగూడెం ఉపరితల గనిలో యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించినట్లు సింగరేణి అధికారులు శనివారం తెలిపారు. గని మేనేజర్ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, శరీరాన్ని బుద్ధితో, బుద్ధిని మనసుతో, మనసును ఆత్మతో, ఆత్మను పరమాత్మతో ,ఐక్యం చేయడమే యోగ పరమార్థం అన్నారు. ఆధ్యాత్మిక శక్తి ఆలంబనగా శరీరక మానసిక ఆరోగ్యాల కోసం, సాగించే సాధన క్రమం యోగ ఇంద్రియాలన్నీ వశపరచుకొని ,చిత్తాన్ని భగవత్ చైతన్యంతో అనుసంధానం చేయడం, ద్వారా ఏకాగ్రత సాధించి,పరతత్వ సానిద్యాన్ని పొంది ,తను అంతరంగంలోనే సాధకుడు ,సమస్త విశ్వాసాన్ని దర్శిస్తాడని ,ఆశ ధర్మం చెబుతుందని ,యోగ సాధనలో శ్రీయ సామర్థ్యం పెరుగుతుందని , శరీర ఆకృతుని మెరుగుపరుస్తుందని, బరువు తగ్గడానికి, గుండె బలోపేతం కావడానికి, ఆత్మవిశ్వాసం పెరగడానికి ,దోహదపడుతుందని అన్నారు. రోజుకు కనీసం 30 నిమిషాల పాటు యోగ చేస్తే ,చాలావరకు జబ్బుల నుంచి దూరంగా ఉండవచ్చు అని, పని ఒత్తిడి నుండి ఉపశమనం పొందవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో పి.ఇ. సి.హెచ్ శివ శంకర్, సేఫ్టీ ఆఫీసర్ యు.బ్రహ్మం, ఇ. రవి కుమార్ జి.నాగేశ్వర్ రావు, యల్.అశోక్, కే. నరసింహా రావు గుర్తింపు సంఘం నుంచి బి.బాలాజీ, ప్రాతినిధ్య సంఘం నుంచి కే.సత్యనారాయణ ఇతర అధికారులు ,ఉద్యోగులు, కాంట్రాక్టు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు



**అన్నపురెడ్డిపల్లి సూర్య (మేజర్ న్యూస్) –** మండల కేంద్రంలో షేక్ లాల్ సాహెబ్ – షాజహాన్ దంపతుల కుమారుడు– కుమార్తెల శనివారం జరిగే షేక్ హీర్రహ్మ హాఖీఖ వేడుకల్లో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్ రావు, మాజీ ఎంపీపీ సున్నం లలిత పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వీరబోయిన వెంకటేశ్వర్లు, కొత్తూరు వెంకటేశ్వర్లు, చల్లా రాంబాబు, పెద్దగొండ్ల పుల్లారావు, వీరబోయిన అప్పారావు, వద్దే సత్యం, వాడే రాంబాబు, వద్దేపల్లి వెంకటేశ్వర్లు,, చల్ల నాగరాజు, నాగేశ్వరావ పాల్గొన్నారు.

# ఆరోగ్య యోగం అంటే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది..

### శారీరక మానసిక ఉల్లాసం...
### రోజంతా ఉల్లాసంగా ఉంటుంది..
### ధ్యానముతో ఏకాగ్రత బలం పొందవచ్చు...



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) –** రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంయుక్తంగా ప్రపంచ అంతర్జాతీయ యోగా దినోత్సవం నేపథ్యంలో స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు శనివారం యోగా, ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్ శ్రీనివాస్ రఫీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ నేపథ్యంలో రోటరీ క్లబ్ సభ్యులు, మహబూబాబాద్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి బాధ్యులు మాట్లాడుతూ, తెలుగులో యోగం అనే పదానికి విశ్వ చైతన్యంతో వ్యక్తిగత చైతన్యం ఆత్మ యొక్క కలయిక అని అర్థం అని ఆయన అన్నారు.. ప్రస్తుతం చాలామంది జీవితాల్లో యోగ ఓ భాగమైపోయింది దీనివల్ల శారీరకంగానే కాదు మానసికంగా ఎన్నో ప్రయోజనాలు పొందవచ్చు ముఖ్యంగా జిమ్ కు వెళ్లి వేయమాలు చేయలేని వాళ్లకు మంచి ప్రత్యామ్నాయంగా చెప్పుకోవచ్చు అయితే దీనికి కొన్ని పరిమితులు ఉన్నాయి అంటున్నారు యోగా అధ్యాపకులు. ఏదైనా అతిగా చేసే అనర్థాలు ఎదురవుతాయని కనుక యోగాన్నిపునుల సలహా మేరకే యోగ వేయమాలు చేయడం మంచిదని యోగ నిపుణులు చెప్తున్నారని ఆయన తెలియ చేశారు.యోగ సాధన తో శారీరక మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చు, ఒక వ్యక్తి పరిపూర్ణత్వాన్ని పొందాలంటే అందుకు యోగా సాధనే సరైన మార్గం అని నిపుణులు సూచిస్తున్నారని అన్నారు.కరోనా మహమ్మరి ఉధృత కారణంగా కళాశాలలో పాఠశాలలు ప్రభుత్వాలు విద్యకు సెలవులు ప్రకటించడంతో విద్యార్థులు ఇళ్లకే పరిమితం అయ్యారు. ఈ క్రమంలో పలువురు విద్యార్థులు పాఠశాలలో



కళాశాలలో ఆన్లైన్లో ద్వారా యోగ ఆసనాలు సాధన చేస్తూ సమయాన్ని సద్వినియోగం చేసుకున్నారని దీని ద్వారా వ్యాధిని శక్తిని పెంపొందించుకొని కరోనా నుంచి ఎదురుకునే ఏకాగ్రత శక్తిని పొందారని పలువురు యోగా నిపుణులు చెబుతున్నారని ఆయన పేర్కొన్నారు..రోజు ఉదయం సాయంత్రం యోగాసనాలు ధ్యానం ప్రాణామాయం గంటసేపు చేస్తే ఏకాగ్రత పెరుగుతుందని అన్ని వయస్సు గ ల వారికి దివ్య ఔషధం అని అన్నారు.. నిత్యం సాధన చేయడం వల్ల రక్తప్రసరణ సక్రమంగా జరిగి రోగ నిరోధక శక్తి పెంపొందుతుందని సాధన చేయడంతో మానసిక ఏకగ్రత వ్యాధులు దరి చేరకుండా జాగ్రత్త పడవచ్చని అని ఆయన తెలిపారు.యోగ మనిషి ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుందని, నెమ్మదిగా కదిలికలు లోతైన శ్వాస తీసుకోవడం రక్త ప్రవాహాన్ని పెంచుతుంది కండరాలను వేడెక్కిస్తుంది అదే సమయంలో భంగిమలలో పట్టుకోవడం వల్ల బలం పెరుగుతుందన్నారు. యోగ ఆసనాల ద్వారా ఆరోగ్య సమాజ స్థాపనకు సాధ్యమవుతుందని పేర్కొన్నారు. యోగ వేడుకల సందర్భంగా రెండు వీల్ చైర్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్ష,కార్యదర్శులు దారా బాలాజీ రావు విద్యా సాగర్ , ట్రెజరర్ వందన వాసు శ్రీనివాసరావు , ఇమీడియట్ పాస్ట్ ప్రెసిడెంట్ శ్రీమహాలక్ష్మి , పాస్ట్ ప్రెసిడెంట్లు వీరయ్య, రాంబాబు ముని కేశవ్ ,మధు,సభ్యులు అజీమ్, సాని కొమ్ము శంకర్ రెడ్డి,బందు నరసింహారావు, రమేష్, చలపతి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రెండు వీల్ చైర్స్ ఉచితంగా పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని జరగటానికి హాల్ ఏర్పాటు చేసిన రోటరీ క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ యశోద రాంబాబు కి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

# సింగరేణి హై స్కూల్ గ్రౌండ్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవం



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)** – తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ హైదరాబాద్ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ పారా లీగల్ వాలంటీర్ సతీష్ ఖండేల్వాల్ ఆధ్వర్యంలో స్థానిక సింగరేణి క్రీడా మైదానంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్య నమస్కారము, సర్వాంగ సనము, పద్మాసనము, వృక్షాసనము, వేయించి వాటి వల్ల పెద్ద పెద్ద రోగాల సమస్యలను జయించవచ్చని యోగా నిజజీవితంలో భాగం కావాలని అన్నారు. ఈ కార్యక్రమములో న్యాయవాది దంతాల ఆనంద్, ప్రముఖ వ్యాపారవేత్త వ్యాసాన్ని జనార్ధన్, పట్టణ ప్రముఖులు వాకర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణ ఆరోగ్యం కోసం యోగా అవసరం

### ఇన్చార్జి ప్రిన్సిపాల్ టి.ప్రభాకర్ రావు

**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)** – సంపూర్ణ ఆరోగ్యానికి యోగ సాధన ఎంతైనా అవసరమని ఇల్లందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ టీ.ప్రభాకర్ రావు పేర్కొన్నారు. శనివారం ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో కళాశాలలో ప్రపంచ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ యోగా అనేది ఖర్చులేని మందు అన్నారు. ఇది మానసిక వికాసానికి దోహదపడుతుందని శరీరం, మనసు మధ్య సమతుల్య సాధనకు యోగ అద్భుతంగా తోడ్పడుతుందని, నేటి యాంత్రిక జీవనంలో యోగ ప్రాధాన్యతను వివరించారు. అనంతరం ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ప్రభాకర్ రావు అధ్యాపకులు,విద్యార్థులతో యోగాసనాలు చేపించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ తోడేటి రాజు, అధ్యాపకులు డాక్టర్ బి. శ్రీదేవి, డాక్టర్ బి నాగేశ్వరరావు, డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, డాక్టర్ ఎస్.రాకేష్, బి.సరిత, టీ.సురేందర్ కుమార్,ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజల ప్రభుత్వం

### కాంగ్రెస్ నాయకుడు ముళ్ళపూడి వెంకటేశ్వరరావు..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే లక్ష కోట్ల రూపాయలను వెచ్చించి తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపించిందని మండల కాంగ్రెస్ నాయకులు, తెలంగాణ ఉద్యమ నాయకుడు ముళ్ళపూడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విజయ పదంలో పరిపాలిస్తున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి పెద్దపీట వేసి రైతు భరోసా, రైతు బీమా, రైతు రుణమాఫీ, రైతులకు బోనస్,ఉచిత విద్యుత్,లాంటి ఎన్నో రైతు సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు సుమారు లక్ష కోట్ల రూపాయలతో కోటి 49 లక్షల ఎకరాలకు రైతు భరోసా కల్పించిందన్నారు. 70 లక్షల పదకొండు వేల 984 మంది రైతులకు రైతు భరోసా పైకాన్ని రైతుల ఖాతాలలోకి ప్రభుత్వం జమ చేసిందన్నారు. ఈ క్రమంలోనే ప్రతి ఎకరానికి రూ 12వేలు పెట్టుబడి సహాయం అందించి రైతు ప్రభుత్వంగా పేరుగాంచిందని అన్నారు రుణమాఫీ కి రైతులకు రూ 21 వేల కోట్లను మాఫీ చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ఈ దిశలోనే రైతులకు ఉచిత కరెంటు కోసం రూ 16,999 కోట్లను చెల్లించి రైతుల వ్యవసాయానికి అండగా ప్రభుత్వం ఉందని అన్నారు. 2.80 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి డబ్బు చెల్లింపుల కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు సన్న బియ్యం పంట బోనస్ కు 1, 1999 కోట్ల రూపాయలను చెల్లించిందని గుర్తు చేశారు రైతు బీమా కు 2.181 ప్రభుత్వం వెచ్చించిందని అన్నారు. అంతేకాకుండా ఎకరం లోపు రైతులకు రూ 812.6 కోట్లను విడుదల చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు రెండు ఎకరాలు లోపు రైతులకు రూ 15 36.2 కోట్లను ప్రభుత్వం చెల్లించిందని తెలిపారు మిగిలి ఉన్న రైతులకు త్వరలోనే చెల్లింపు కార్యచరణ చేపట్టిందని అన్నారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతు సంక్షేమానికి కట్టుబడి ఉన్నారని రైతు సమస్యల పరిష్కారానికి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, గృహ నిర్మాణ, రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డి, స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ,లు చేస్తున్న కృషి మరువలేనిదని ఆయన అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుల ప్రభుత్వం అని రాబోవు మూడు సంవత్సరాలలో ప్రభుత్వ ఫలాలు ప్రజలకు మరింతగా అందరూ ఉన్నాయని అన్నారు.

# టీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)**– ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని ఇల్లందు బి ఆర్ ఎస్ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జగదంబ సెంటర్ లో నీ తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.అనంతరం బీఆర్ఎస్ పార్టీ ఫౌండర్ మెంబర్ దిండిగాల రాజేందర్ మాట్లాడుతూ, సమైక్య రాష్ట్రంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని వేలుగెత్తి చాటి తెలంగాణ ప్రజలను జాగృత పరిచి రాష్ట్ర సాధన కోసం జీవితాన్ని అంకితం చేసిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ సేవలు ఎన్నటికీ మరువ లేనివి అని అన్నారు.ఈ కార్యక్రమంలోభద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉద్యమ సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వర్ రావు, మండలం మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ అజ్మీర్ భవు సింగ్ నాయక్, పట్టణ ఉపాధ్యక్షుడు అబ్దుల్ నబీ, మహమ్మద్ అబ్దుల్ జబ్బార్, సోషల్ మీడియా, యువజన విభాగం గిన్నారపు రాజేష్, సాతల హరికృష్ణ, కాసాని హరి ప్రసాద్ యాదవ్, సన రాజేష్,ఇల్లందు పట్టణ యువజన నాయకులు ఎస్.కె చాంద్ పాషా, మునిగంటి శివ, తెలంగాణ ఉద్యమ నాయకులు దేరంగుల పోశం, రామ్ లాల్ పాసి,లలిత్ కుమార్ పాసి, ఇల్లందు మండల మాజీ కోషన్స్ సభ్యులు ఎస్.కె గాజి, కిషన్ పాసి, ఎండి గౌస్,వార రమేష, పరికపెల్లి రవి, దుంపటి కృష్ణయ్య, బజారు సత్యనారాయణ, ఈర్ల శ్రీకాంత్, ఈదుల ముత్తయ్య, పాల్గొన్నారు.

# రైతాంగం తరపున ప్రజా ప్రభుత్వానికి ధన్యవాదములు

### ఒక్కొక హామీని అమలు చేస్తున్నామన్న యువనేత సుమంత్

### బిఆర్ఎస్ నాయకుల అవస్తవాలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్న యువనేత



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)** – తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచి ఎన్నికల సమయంలో ఇచ్చిన ఒక్కొక్క హామీని పూర్తిస్థాయిలో అమలు చేస్తున్నామని జిల్లా కాంగ్రెస్ పార్టీ యువ నేత దుద్దుకూరి సుమంత్ ఒక ప్రకటనలో తెలిపారు. గత వారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర రైతాంగానికి వర్షాకాల పంట పెట్టుబడి సాయంగా రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నారని పేర్కొన్నారు.రైతు భరోసా నగదు రైతుల ఖాతాల్లో పడడంతో రైతాంగం హర్షం వ్యక్తం చేస్తుందన్నారు.సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి విచ్ఛిన్నం చేసిందని సుమంత్ అన్నారు.మిగులు బడ్జెట్ తొ తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ చేతిలో పెడితే అప్పుల తెలంగాణ గా మార్చి,విధ్వంసం చేసి, అవినీతికి పాల్పడ్డారని సుమంత్ ఆరోపించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ,రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై బిఆర్ఎస్ పార్టీ నాయకులు వాస్తవాలు మాట్లాడే ప్రయత్నం చేస్తున్నారని,బిఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మే పరిస్థితిలో రాష్ట్ర ప్రజలు లేరని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం సబ్బండ వర్గాల ప్రజల పక్షపాతి అని, అందుకు రాష్ట్రంలో అమలవుతున్న ప్రజా సంక్షేమ పథకాలే నిదర్శనమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేనప్పటికి,రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్క దిద్దుతూనే, రైతంగానికి ఎక్కడ లోటు జరగకుండా రైతు సంక్షేమం చేస్తున్నారని తెలిపారు. వైరా నియోజకవర్గంలో ఉన్న రైతు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపుతున్న ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కు సుమంత్ కృతజ్ఞతలు తెలిపారు. రైతుల భూ సమస్యలు పరిష్కరించేందుకు భూభారతి కొత్త చట్టాన్ని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తీసుకు వచ్చిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలవుతున్న ప్రజా సంక్షేమ పథకాలను దృష్టిలో ఉంచుకుని ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ కళ్ళు తెరవాలని దుద్దుకూరి సుమంత్ హితవు పలికారు.

# భద్రాచలం పట్టణంలో ఓ యువకుడి ఆత్మహత్య





### ప్రజలను దోపిడీ చేస్తు నిరుద్యోగ యువత మరణాలకు కారణమవుతున్న ప్రవేట్ చిట్టి ఫండ్ భూతాన్ని తరిమికొట్టాలి...

### శ్రీనివాస్ఆత్మహత్య కు కారకుల పై కఠిన చర్యలు తీసుకోవాలి...

### సంబంధిత బాధ్యులను వెంటనే అరెస్టు చేయాలి..

### శ్రీనివాస్ కుటుంబానికి న్యాయం చేయాలి..

**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)** – భద్రాచలం పట్టణంలోఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం జరిగింది. వివరాల్లోకి వెళితే.... భద్రాచలం, చర్ల రోడ్డులో కనకదుర్గ ఫైనాన్స్ కంపెనీలో నాలుగు సంవత్సరాలుగా బ్రాంచి డెవలప్మెంట్ మేనేజర్ గా (బి,డి,ఎం )గా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న జి, శ్రీనివాసు రిక్షా కాలనీకి చెందిన ఆ వ్యక్తి శనివారం మధ్యాహ్నం అకస్మాత్తుగా ఆత్మహత్యచేసుకున్నాడు. కనకదుర్గ చిట్టి పండ్ కంపెనీలో చీటీలు వేసిన కొందరు వ్యక్తులు శ్రీనివాస్ పైన ఒత్తిడి తీసుకురావడమే శ్రీనివాస్ఆత్మహత్యకు దారితీసిందని తెలుస్తుంది.భద్రాచలం ఏజెన్సీ ప్రజలను నమ్మించి వారి వద్ద నుంచి పెద్ద మొత్తం వసూళ్లు చేసుకున్న కనకదుర్గ చిట్ పండ్ కంపెనీ సంవత్సర క్రితమే బోర్డు తిప్పి వేసి ఉడాయించింది. ధన బలం అండబలం తనకున్న రాజకీయ అండతో ప్రజలను మోసంచేచింది. కంపెనీ యజమాన్యాన్ని నమ్మి డబ్బులు కట్టిన ప్రజలు మోసపోయి లబోదిబోమని మొత్తుకు న్నాఫలితం లేకుండా పోయింది. అమాయక ప్రజలను నమ్మించి మాయమాటలతో డబ్బులు వసూలు చేసిన ఆ సంస్థ బోర్డు తిప్పి హుడాయించిన ఏడాది కాలముగా మృతుడు శ్రీనివాసు ఖాళీగానే ఉంటున్నాడు.ఈ నేపథ్యంలో వి, రాములు వల్లోజీ బ్రాంచి మేనేజర్, చేసిన అనేక అక్రమాలు బయటకు రావడంతో భద్రాచలం నుండి మకాం మార్చడంతో సోమిరెడ్డి నరసింహారావు, వాల్వోజు సంపత్ కుమార్, బుల్లె మోహన్, మధురి మొగలి ఇందులో పేర్కొన్న నలుగురు వ్యక్తులు 20వ తారీకు భద్రాచలంలో ఐటీడీ ఎదురుగా పట్టుకొని నీవే బాధ్యుడవని తన పై ఒత్తిడి తీసుకువచ్చారు. తనకు సంబంధం లేని విషయం లేపేశారు. మేనేజరు భద్రాచలం నుండి స్థానం మార్చాడని బ్రాంచ్ మేనేజర్ వి,రాము వల్లోజి చేసిన అక్రమాలకు నేను బాధ్యుడను కానని నేను వారికీ చెప్పగా వారు వినకుండా తనను ఇబ్బందులకు గురి చేస్తుండగా భద్రాచలం పట్టణ పోలీస్ లను శ్రీనివాస్ ఆశ్రయించాను. ఆ నలుగురు వ్యక్తులు రాజకీయ బలంతో పోలీసుల చేత ఒత్తిడి తెప్పించారని, తనకు సంబంధం లేదు అని చెప్పిన కూడా వినకుండా ఐదు రోజులలో అమౌంటు ఇవ్వాలని పోలీసుల చేత హుకుం జారీ చేయించారు.ఒత్తిడికి గురై సూసైడ్ చేసుకోవడం జరిగిందని తన మరణ వాంగ్మూలం లో జి,శ్రీనివాసు పేర్కొన్నారు. శ్రీనివాస్ మరణానికి కారణమైన వారి పై,కనకదుర్గ చిట్ పండు కంపెనీ బ్రాంచ్ మేనేజర్ బాధ్యులపై నా మరణానికి కారణమైన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకొని శ్రీనివాస్ కుటుంబానికి న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు.

సూర్య
www.suryaa.com


# వృద్ధాశ్రమంలో ఎంపీ వద్దిరాజు వివాహ వార్షికోత్సవ వేడుకలు



కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి



వృద్ధులకు, పిల్లలకు స్వయంగా భోజనం వడ్డించిన సీతక్క

**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్ న్యూస్) -** బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నేత, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర విజయలక్ష్మి దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలను శనివారం కొత్తగూడెం పట్టణంలోని స్నేహలత సంధ్యలత వృద్ధాశ్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. ముందుగా తెలంగాణ బొగ్గు పని కార్మిక సంఘం స్టేట్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణతో కలిసి కేక్ కట్ చేసి వద్దిరాజు దంపతులకు శుభాకాంక్షలు చెప్పారు. అనంతరం వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు పిల్లలకు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, కాపుకృష్ణ టీబీజీకేఎస్ చీఫ్ జనరల్ సెక్రెటరీ స్వయంగా భోజనం వడ్డించారు. వారి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు వేముల ప్రసాద్ బాబు,తొగర రాజశేఖర్, మాజీ సర్పంచ్ గుమ్మడి సాగర్, కాజాబక్ష, షరీఫ్, శ్రీనివాస్, పూర్ణచందర్, జయరాం, సూరజ్, మధు, కన్ని, బాచి, ఎండీ .నిజాం, కిమ్ కుమార్, తలుగు. అశోక్, అరుణ్, సమీర్, ఖదీర్, గౌస్, జానకిరాం, ప్రశాంత్. షణ్ముఖ, నాగరాజు,పాల్గొన్నారు.

# యోగాని జీవితంలో భాగం చేసుకోవాలి





ప్రకృతి ఆశ్రమంలో యోగా డే

**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్) -** యోగాను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో భాగం చేసుకోవాలని, తద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాలను అదుపు చేసుకోవచ్చని పలువురు వక్తలు అన్నారు. శనివారం ప్రకృతి ఆశ్రమంలో అంతర్జాతీయ యోగాదినోత్సవాన్ని ఘనంగాజరుపుకున్నారు..ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..మనం శారీరకంగా బాగుంటేనే మన ఆరోగ్యం బాగుంటుంది.. మన కుటుంబం, సమాజం, ప్రపంచం బాగుంటుందన్నారు. 2025 సంవత్సరానికి గాను, యోగా నినాదాన్ని ముందుకు తీసుకు వెళ్లాలంటే భూమిని కాపాడుకుంటూ, ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. యోగా వలన శరీర సమతుల్యత ఏర్పడుతుందనీ, స్వయం ప్రతిబంధక వ్యాధులు కంట్రోల్ లో ఉంటాయనీ, శ్వాసక్రియ కూడా నిలకడగా ఉంటుందన్నారు.శరీరంలో ఉన్న అవయవాల అన్నిటికీ రక్తప్రసరణ మెరుగవుతుందనీ, వెన్నెముక దృఢత్వం పెరుగుతుందనీ, నిత్యం పనుల ఒత్తిడితో సతమతమయ్యే వారి మనసుకి సాంత్వన చేకూరుతుందనీ వెల్లడించారు.సంపూర్ణ ఆరోగ్య సమాజ నిర్మాణం కోసం, పర్యావరణ పరిరక్షణ కోసం, సమాజ ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే యోగాని సొంతం చేసుకోవాలని కోరారు. కార్యక్రమానికి అతిథులుగా పాల్గొని మాట్లాడినవారిలో.. సింగరేణి ఏజీఎం గోనె శ్రీకాంత్, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు సంఘం వెంకట పుల్లయ్య, పర్యావరణవేత్త మొక్కల వెంకటయ్య, సింగరేణి రిటైర్డ్ జిఎం శనగ వెంకటేశ్వర్లు, ప్రముఖ వైద్యులు కనకరాజు, టేకులపల్లి సిడిపిఓ తార, రిటైర్డ్ సిడిపిఓ కనకదుర్గ లు మాట్లాడగా, రిటైర్డ్ వెటర్నరీ డాక్టర్ తిరుపాలు, ఆశ్రమం కోఆర్డినేటర్, యోగ ఇన్స్ట్రక్టర్ సుగుణ రావు, ఆశ్రమం సభ్యులు కే హెచ్ ప్రసాద్, కుమార్, జంపన్న, రాజేష్, విష్ణు కుమార్ పంచార్య, రాజమణి, శివ, శోభారాణి, స్వరూప, ఉమా , పిచ్చయ్య పాల్గొన్నారు. యోగ ఆసనాలను ప్రోటోకాల్ ప్రకారం సీనియర్ యోగ మాస్టర్ రాజేంద్రప్రసాద్, సుగుణారావులు చేయించగా, మన్ కీ బాత్ మొక్కల రాజశేఖర్ ఆధ్వర్యంలో ఆశ్రమంలో మొక్కను నాటారు.

# వందేళ్లగా జనం గుండెల్లో సిపిఐది మహోన్నత స్థానం

**ప్రజా ఉద్యమాలే సీపీఐ ఆయుధం..**

**సిపిఐ శత వసంతోత్సవాలు వేడుకలు ఘనంగా నిర్వహించాలి**

**కార్పొరేషన్ ఏర్పాటుతో పాల్వంచ మున్సిపాలిటీ అభివృద్ధికి బాటలు పడ్డాయి**

**కార్పొరేషన్ ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలి**

**సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం**



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) -** పేద ప్రజలు, కష్టజీవులు, కర్షకులు, కార్మికుల పార్టీ సిపిఐ అని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం అన్నారు. శనివారం పట్టణ పరిధిలోని పిల్లవాగు సీపీఐ శాఖ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుదీర్ఘ పోరాటాలు,త్యాగాలతో నిర్మితమైన ఎర్ర జెండా పార్టీకి ఎదురులేదని, నిరంతరం సమరశీల పోరాటాలు సాగిస్తున్న సిపిఐ ఒక ప్రాంతానికో, ఒక వర్గానికో పరిమితమైన పార్టీ కాదని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంకోసం, పార్టీ పటిష్ఠతకోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని తెలిపారు. వందేళ్లగా పేద ప్రజల పక్షాన పోరాటాలు చేస్తూ సీపీఐ శతవసంతాలు వేడుకలు సందర్భంగా ఈ ఉత్సవాలను ప్రతి వార్డులో ఘనంగా నిర్వహించాలని, తద్వారా పట్టణంలో మరింత పార్టీ విస్తరణకు శతవసంతాల ఉత్సవాలు దోహదపడాలని పిలుపునిచ్చారు. కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీలు కలుపుతూ కార్పొరేషన్ ఏర్పాటుతో పాల్వంచ మున్సిపాలిటీ అభివృద్ధికి బాటలు పడ్డాయినీ,గత అనేక సంవత్సరాలగా పాల్వంచ మున్సిపాలిటీకు ఎన్నికలు జరగకపోవడంతో ప్రత్యేక అధికారుల పరిపాలన కొనసాగుతుంది, ఈ నేపథ్యంలోనే స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు పట్టు పట్టి కార్పొరేషన్ ఏర్పాటు చేయించారని, రానున్న కార్పొరేషన్ ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలినీ కోరారు. స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు నియోజకవర్గని అన్ని విధాల అభివృద్ధి చేయటానికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, వీ పద్మజ, డీ సుధాకర్, ఏఐటీయూసీ నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు, శనగారపు శ్రీనివాసరావు, వైఎస్ గిరి, వాడే లక్ష్మీ, ఉకే భద్రయ్య, బొర్రా నాగేశ్వరరావు, రాములమ్మ, అదిమ్మ, శంకరయ్య, చంటి, సమ్మక్క, సారమ్మ తదితరులు పాల్గొన్నారు.అనంతరం సిపిఐ నూతన శాఖ కార్యదర్శిగా ఉకే పుష్ప , సహాయ కార్యదర్శిగా కుంజ నాగమణి, శాఖ సభ్యులుగా ఉకే భద్రయ్య, బొర్రా నాగేశ్వరరావు, రాములమ్మ, అదిమ్మ, శంకరయ్య, చంటి, సమ్మక్క, సారమ్మ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# తుడుం దెబ్బ మండల అధ్యక్షుడిగా సున్నం శ్రీనివాసరావు నియామకం..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) -** ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ మండల అధ్యక్షుడిగా పొలిటికల్ పవర్ పాత్రికేయుడు, ఆదివాసీ నాయకుడు సున్నం శ్రీనివాసరావు శనివారం నియామకం జరిగింది. మండల కేంద్రంలోని వాసవి భవన్ లో నిర్వహించిన ఆదివాసి హక్కుల చట్టాలపై అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివాసి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు సనప కోటేశ్వరావు పాల్గొని మండల నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు సున్నం శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆదివాసీల హక్కుల చట్టాలు అంతరించిపోతున్న తరుణంలో చట్టాలను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఆదివాసి పై ఉందని అన్నారు. ఈ క్రమంలోనే ప్రభుత్వ సంబంధిత పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని నేను పక్షంలో సర్వేలు నిర్వహించి భూములకు పట్టాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ దిశలోనే ఆదివాసీల ఐక్యతకు కృషి చేస్తానని ఆదివాసీల సమస్యల పరిష్కారానికి అండదండగా ఉంటానని అన్నారు. అంతేకాకుండా మండల కేంద్రంలో ఆదివాసీలకు కమ్యూనిటీ హాలును ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. ఆదివాసి ఉద్యోగులకు సంబంధించి జీవో నెంబర్ 3 కొట్టివేయడం పట్ల ఆదివాసీలకు ఉద్యోగాలు వచ్చే పరిస్థితి కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఆదివాసీ నాయకులు తుడుం దెబ్బ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..




# ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవం

**ప్రజల నుండి విశేష స్పందన**





**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)** నరేంద్ర మోడీ పిలుపుమేరకు, బిజెపి జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు బిజెపి మండల అధ్యక్షుడు బలగం శ్రీధర్ ఆధ్వర్యంలో మండలంలోని రుద్రంపూర్ పంచాయతీ పరిధిలో గల సి ఈ ఆర్ క్లబ్ ప్రాంగణంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యోగ గురువులు యోగాసనాల ద్వారా జరుగు ప్రయోజనాలను వివరించటంతో పాటు, యోగాసనాలు వేయడం జరిగింది. ఈ యొక్క యోగ దినోత్సవం సందర్భంగా కార్యకర్తల, ప్రజలనుండి అనూహ్య స్పందన రావడం జరిగింది. బడే రమేష్, కోల హరీష్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకల్లో బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ పొన్నగంటి రాజు, చుంచుపల్లి మండల మహిళా ఉపాధ్యక్షురాలు స్వప్న, బిజెపి జిల్లా నాయకులు సోప్పరి క్రాంతి, రతన్ లాల్, పేరబోయిన నరసింహ, తుంపురు శివ, యశ్వంత్, కేశవ సత్యనారాయణ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) -** తెలంగాణ జాతి పీత స్వర్గీయ ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి పాల్వంచ బుడగం క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ఉద్యమకారులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలొ ఎస్‌డిటి హుస్సేన్, భరగడి దేవదానం, శనగ రాంచందర్, బుడగం నాగేశ్వరావు,శనగ వెంకటేశ్వరావు, అంతోటి నాగభూషణం, మోరు వెంకన్న, షేక్ తాజుద్దీన్, ఎస్ డి అజీజ్, పాల్గొన్నారు.

# తెలంగాణ జాతిపిత ప్రో.కొత్తపల్లి జయశంకర్ 14వ వర్ధంతి



**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)–** పాల్వంచలో వెంగళరావు కాలనీ లోని ప్రధాన కూడలిలో తెలంగాణ విశ్వబ్రాహ్మణ సంఘం పాల్వంచ పట్టణ అధ్యక్షుడు తాళ్లూరి. సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రో.కొత్తపల్లి జయశంకర్ 14 వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమం లో విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దీగుట్ల వెంకటాచారి, జిల్లా అధ్యక్షుడు కాపర్తి వెంకటాచారి, పట్టణ కాంగ్రెస్ నాయకులు అరిగే గోపీకృష్ణ, సందు ప్రభాకర్, ముత్యాల నాగాచారి, రావులోజు వెంకటాచారి, బొల్లోజు నరసింహాచారి, కుంటుకూ రామచందర్, నరసింహాచారి, ఆంజేయులు తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీలో రైతులకు కలుగుతున్న ఇబ్బందులను పరిష్కరించాలి

### రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్) –** రైతులకు పంట రుణాల జారీలో ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డీసీఎంఎస్ చైర్మన్,పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు డిసిసిబి అధికారులను కోరారు. ఖమ్మంలో శుక్రవారం సాయంత్రం జరిగిన 127వ మహాజన సభ సందర్భంగా హాజరైన కొత్వాల తో పాటు సొసైటీ అధ్యక్షులు జిల్లా సహకార అధికారి జి గంగాధర్, డిసిసిబి సిఈఓ ఎన్ వెంకట్ ఆదిత్యలను కలసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 1/70 చట్టం కారణంగా భూమి సమస్యలు చాలా ఉన్నాయని, గతంలో తహసిల్దార్ ధ్రువీకరణ చేసిన పహాని ద్వారా ప్రతి సభ్యుని కి పంట రుణం ఇవ్వడం జరిగిందని అన్నారు. ధరణి వచ్చిన తర్వాత అనుభవదారుని పేరు లేకుండా పహానిలు వస్తున్నాయని అటువంటి రైతులకు పంట రుణాలు రెన్యువల్ చేయడం లేదని అన్నారు. దీనివలన సొసైటీలు ఇచ్చిన పంట రుణాలకు బ్యాంకు నుంచి తెచ్చిన పంట రుణాలకు వ్యత్యాసం పెరిగి సొసైటీలు నష్టపోయే ప్రమాదం ఉన్నందున డిసిసిబి నిర్ణయం తీసుకొని రెన్యువల్ చేయాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి జి గంగాధర్, డిసిసిబిసి ఈ ఓ ఎన్ వెంకట ఆదిత్య కొత్తగూడెం సొసైటీ అధ్యక్షులు మండే వీర హనుమంతరావు, మేడేపల్లి సొసైటీ అధ్యక్షులు సామినేని వెంకటేశ్వరరావు, కొనిజర్ల సొసైటీ అధ్యక్షులు చెరుకుమల్ల రవి, పాల్వంచ సొసైటీ సీఈవో జీ లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

# ఇందిరానగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో యోగ



**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్) –** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మండలపరిధిలోని ఇందిరానగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సూర్య నమస్కారాలు, యోగాసనాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు లగడపాటి రమేష్ చంద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు యోగ జీవితంలో ఒక భాగం కావాలని మానసిక ఒత్తిడి నుండి అనారోగ్యానికి గురికాకుండా యోగాసనాలు ఎంతో ఉపయోగపడతాయని విద్యార్థులు ప్రతిరోజు యోగ చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. నూరి మెహర్ నిస. ఏఎన్ఎం సత్యవతి, ఆశ ఝాన్సీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడి, పుస్తకాల వ్యాపారం అరికట్టాలి

### అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలి

### ఏఐఎస్ఎఫ్ డిమాండ్



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–** అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి వరక అజిత్ స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో అజిత్ మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో ప్రైవేటు విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మలుచుకుని, విద్యార్థుల తల్లిదండ్రులను భారీగా ఆర్థికంగా మోసం చేస్తున్న దారుణ పరిస్థితి కొనసాగుతోందన్నారు. నిబంధనలు, ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాలను లెక్కచేయకుండా ఫీజులు, బస్ ఛార్జీలు, ఇతర ఖర్చుల పేరుతో అమితంగా వసూలు చేస్తున్నారన్నారు. పాఠ్యపుస్తకాల విషయంలో, ప్రభుత్వ నియమాలను ఉల్లంఘించి, ప్రైవేట్ పబ్లిషర్ల పుస్తకాలను తప్పనిసరిగా కొనాలనే ఒత్తిడి పెడుతున్నారు. మార్కెట్లో రూ.200కే దొరికే పుస్తకాన్ని రూ.600కి అమ్మే ప్రయత్నాలు జరుగుతున్నాయి. కొందరు పాఠశాలలు తమకే అనుకూలంగా ముద్రించిన నోట్స్, వర్క్‌బుక్స్ పేరుతో కొన్ని వేల రూపాయల మేర డబ్బులు వసూలు చేస్తున్నారు. ఈ విధమైన దోపిడిపై ప్రభుత్వం తక్షణంగా చర్యలు తీసుకోవాలని, జిల్లా విద్యాధికారి, మండల విద్యాధికారి లు ప్రతి పాఠశాలపై సమీక్ష జరిపి, ఫీజుల వివరాలు, పుస్తక వితరణ వివరాలను సేకరించాలన్నారు. విద్యార్థుల భవిష్యత్‌ను డబ్బు కోసం పణంగా పెట్టే విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏ ఐ ఎస్ ఎఫ్ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజ్ కమల్ అజయ్ శృతి కళ్యాణి స్పందన తదితరులు పాల్గొన్నారు

# అడవిలో మొక్కలు నాటి యోగసనం చేసిన ప్రకృతి ప్రేమికుడు



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)–** పర్యావరణ పరిరక్షణ కొరకు తన వంతు బాధ్యతగా కృషి చేస్తూ వాక్ ఫర్ ట్రీస్ కాన్సెప్ట్ తో గత మూడు సంవత్సరాలుగా ప్రతిరోజు మొక్కలు నాటుతున్న విశ్వామిత్ర చౌహాన్ అంతర్జాతీయ యోగా దినోత్సవంను పురస్కరించుకొని శనివారం సీడ్ మ్యాన్ హరినాథ్ తో కలిసి అడవిలో మొక్కను నాటారు. అనంతరం అడవిలో యోగా చేశారు. పర్యావరణ పరిరక్షణ కొరకు మొక్కలు నాటడం ఎంత ముఖ్యమో మారుతున్న జీవన శైలిలో ఆరోగ్యంగా ఉండాలంటే యోగ ఆవశ్యకత ఎంతైనా ఉందని సీడ్ మ్యాన్ హరినాథ్ అన్నారు. మనం ఆరోగ్యంగా ఉంటేనే మహాభాగ్యం అని అన్నారు, ఆరోగ్యంగా , శారీరక దృఢత్వం కలిగి ఉండాలంటే తప్పకుండా ప్రతిరోజు యోగా చేయాలన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం




**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్ న్యూస్) –** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని వివిధ పాఠశాలలు, కళాశాలలోని ఎన్సిసి విద్యార్థులు శనివారం కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన కొత్తగూడెం మండల విద్యాశాఖ అధికారి డాక్టర్ ప్రభు దయాల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ యోగ జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని యోగా చేస్తే జీవితంలో భోగం వస్తుంది కాబట్టి ప్రతి ఒక్కరూ యోగ చేయాలని సూచన చేసారు. అలాగే సింగరేణి విద్యాసంస్థల జాయింట్ సెక్రటరీ అలాగే కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎస్సై అశోక్ చౌహన్, సింగరేణి పాఠశాల ఇంచార్జ్ హెచ్ఎం ఫుల్ సింగ్ , 11వ బెటాలియన్ ఖమ్మం సుబేదార్ రాజారాం పాటిల్, ఇతర ఆర్మీ అధికారులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఏఎన్ఓలు బి వీరు,జితేంద్ర కుమార్, ప్రశాంత్,పవనసుధ, అనురాధ, శ్రీలత, షైలాబ్ బేగం, రామచందర్, మహేందర్, రాజా గౌడ్, శేఖర్ పాల్గొన్నారు.

# రోడ్డు ఆక్రమణలను తొలగించండి




**దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)–** దమ్మపేట పోలీసువారి ఆధ్వర్యంలో శనివారం మందలపల్లి సెంటర్ లోని దుకాణాదారులతో శనివారం మీటింగ్ నిర్వహించారు. రోడ్డు ఆక్రమించిన వారిని, వారు ఆక్రమణలను తొలగించవలసిందిగా సూచించారు. అలాగే జూన్ 26న యాంటీ డ్రగ్ డే సందర్భంగా శనివారం నుండి వారం రోజులు పాటు మాదకద్రవ్యాల నివారణ కోసం అవగాహన కార్యక్రమంలో భాగంగా మందలపల్లి సెంటర్ నందు నిషేధిత మాదిక ద్రవ్యాల వాడకాల నియంత్రణ గురించి కూడా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐ అశ్వరావుపేట, ఎస్ఐ దమ్మపేట, సిబ్బంది పాల్గొన్నారు.

# సంపూర్ణ ఆరోగ్యం కోసం యోగా అవసరం

## -మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్



సంపూర్ణ ఆరోగ్యం కోసం యోగా అవసరమని నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బీ. చలపతిరావు సూచించారు. మండలం లోని వివిధ గ్రామాలలో ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలో యోగా డే ను శనివారం నిర్వహించారు. విద్యార్థులు యోగా ఆసనాలు చేసి చూపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...యోగా అనేది ఖర్చు లేని మందు అని అన్నారు.ఇది మానసిక వికాసానికి దోహదపడుతుందని అన్నారు.శరీరం,మనస్సు మధ్య సమతుల్య సాధన కు యోగా అద్భుతంగా తోడ్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు. పలు చోట్ల జరిగిన యోగా కార్యక్రమంలో మార్కెట్ కమిటి ఛైర్మన్ వెన్నపూసల సీతారాములు,తహశీల్దార్ వెంకటేశ్వర్లు,ఎంపీడీఓ యం.యర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హాస్పిటల్ ను తనిఖీ చేసిన

## -స్పెషల్ ఆఫీసర్ ఎల్.రమేష్

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్



స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మరియు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ప్రభుత్వ హాస్పిటల్ ను పాలేరు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ ఎల్.రమేష్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు అవసరమైన పరికరాల గురించి ఆరా తీశారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యం.యర్రయ్య,మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ.ప్రభుత్వ హాస్పిటల్ వైద్యాధికారి డాక్టర్.మంగ్ల తదితరులు పాల్గొన్నారు.

# నేడు పట్టాభిరామ్ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు

కల్లూరు సూర్య న్యూస్ జూన్ 21 :



తెలంగాణ రాష్ట్ర బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ప్రధాన అనుచరులు తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు డి పి ఆర్ ట్రస్ట్ ఛైర్మన్ (అధినేత) దేవరపల్లి పట్టాభిరామ్ జన్మదినం సందర్భంగా నేడు కల్లూరు పట్టణంలోని డి ఎన్ పి ఫంక్షన్ హాల్ నందు మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ట్రస్ట్ నిర్వాహకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు తల సేమియా వ్యాధితో బాధపడుతున్న వారికి రక్తం అందించాలనే గొప్ప సంకల్పంతో ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయటం జరిగిందని ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని తల సేమియా వ్యాధిగ్రస్తులకు అండగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు డిపిఆర్ ట్రస్టు ద్వారా ఎన్నో మంచి సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగానే నేడు ఉదయం 9 గంటలకు మధిర రోడ్డులో లో గల డీఎన్పి ఫంక్షన్ హాల్ నందు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమానికి హాజరై రక్తదానం చేసి తల సేమియా వ్యాధిగ్రస్తుల ప్రాణాలను కాపాడాలని ఆయన కోరారు.

# నగర విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో జయశంకర్ సార్ వర్ధంతి

ఖమ్మం టౌన్ సూర్య. న్యూస్



తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ వర్ధంతిని నగర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. దంసలాపురం ఫ్లై ఓవర్ ముందు ఉన్న జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం నగర అధ్యక్షులు శ్రీగిరోజు వసంత్ బాబు మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ ముద్దుబిడ్డ ప్రొఫెసర్ జయశంకర్ సార్ చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఆయన చేసిన ఉద్యమం ముందు తరాలకు స్ఫూర్తిగా గుర్తుండిపోతుందన్నారు. ప్రొఫెసర్ గా ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థాయిలో నిలబెట్టిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అనేక ఒత్తిళ్లు, ఇబ్బందులు కలిగినప్పటికీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఆయన ఉద్యమించిన తీరు మరువలేనిదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి దేశరాజు వెంకటేశ్వర్లు,కోశాధికారి నందిగామ వీర బ్రహ్మాచారి, జిల్లా ఉపాధ్యక్షులు విజయగిరి సదనందచారి, ఓబిసి నగర అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్, సభ్యులు విశ్వనాథులు పాపాచారి, కొమరగిరి రామాచారి, కన్నోజు గురు బ్రహ్మాచారి, అన్నదేవర వీరభద్ర చారి, కె.వి చారి, బాణాల వీర బ్రహ్మాచారి, ఎం మోహనా చారి, నాగార్జునపు బ్రహ్మం, అనసూరి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్క స్కూలు విద్యార్థిని , విద్యార్థులు యోగాను తప్పనిసరిగా అనుసరించాలి





ఖమ్మం రఘునాధపాలెం సూర్య మేజర్ న్యూస్

ఖమ్మంజిల్లా రఘునాథపాలెం మండలం చిమ్మపుడి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు కోయచిలుక గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం డిస్ట్రిక్ 3150 వారి ఆధ్వర్యంలో 2 స్కూళ్ల పాఠశాల పిల్లలు 400 మందికి యోగాసనాలు నేర్పించారు . యోగా చేయడం వల్ల విద్యార్థినీ , విద్యార్థులకు ఎంతో ఉపయోగకరం తెలియజేశారు . ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం అధ్యక్షులు ఆర్ టీ ఎన్ నల్లమోతు రవీంద్రనాథ్ , మాజీ ప్రెసిడెంట్ కోటేరు వెంకట రెడ్డి , ప్రెసిడెంట్ ఆర్ట్ ఆఫ్ లివింగ్ హెడ్ కే శ్రీనివాసరెడ్డి , యోగ టీచర్ వెంకట్ , రోటరీ డీజీ. దొడ్డపనేని సాంబశివరావు , పసుమర్తి రంగారావు , %ఎత్% అలీం ఆప్తమలాజిస్ట్ మరియు యోగ టీచర్లు రెండు స్కూళ్ల పాఠశాల టీచర్లు మరియు రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు .

# ఎంపీ వద్దిరాజు -విజయలక్ష్మీ పుణ్య దంపతులకు పెళ్లి రోజు శుభాకాంక్షలు

ఖమ్మం సూర్య మేజర్ న్యూస్




బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర -విజయలక్ష్మీ దంపతుల పెళ్లి రోజు సందర్భంగా శుభాకాంక్షలు వెల్లువెత్తాయి.ఎంపీ రవిచంద్ర -విజయలక్ష్మీ పుణ్య దంపతులు పెట్రోలియం, సహజవాయువు శాఖ పార్లమెంటరీ స్థాయీ సంఘం అధ్యయన యాత్రలో భాగంగా కర్ణాటకలోని కూర్గ్ పర్యటనలో ఉన్నారు.ఈ ఆదర్శ దంపతుల పెళ్లి రోజు గురించి తెలియడంతో స్థాయీ సంఘం ఛైర్మన్ సునీల్ తక్కరే తో పాటు సభ్యులు,అధికారులు పుష్పగుచ్ఛాలు అందజేసి,కేక్ కట్ చేయించి, శాలువాలతో సత్కరించి వారి పెళ్లి రోజు వేడుకలు ఘనంగా జరిపారు.ఈ వేడుకలలో ఎంపీ రవిచంద్ర చెల్లెలు శీలం లక్ష్మీ, కూతురు డాక్టర్ గంగుల గంగాభవాని,మనవళ్లు గంగుల సనవ్,గంగుల సౌరవ్ తదితరులు పాల్గొన్నారు.ఎంపీ వద్దిరాజు-విజయలక్ష్మీ దంపతుల పెళ్లి రోజు సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, అభిమానులు, బీఆర్ఎస్ ప్రముఖులు, నాయకులు,కార్యకర్తలు ఫోన్,సోషల్ మీడియా వేదికల ద్వారా హృదయపూర్వక శుభాకాంక్షలు చెప్పారు. తమకు శుభాకాంక్షలు తెలిపిన వారందరికి పుణ్య దంపతులు రవిచంద్ర -విజయలక్ష్మీలు హృదయపూర్వక ధన్యవాదాలు చెప్పారు, కృతజ్ఞతలు తెలిపారు.



